www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం 6 జూలై 2025

సంపుటి :07 సంచిక : 40 , పేజీలు : 12 వెల:రూ.5/-

తెలుగు దినపత్రిక



బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు





**హైదరాబాద్,జూలై5( వెలుతురు):** చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత



## కొత్త స్టాంప్ విధానం రూపకల్పనకు కసరత్తు

- వచ్చే శాసనసభ సమావేశాల్లో బిల్లు
- మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించే ఆలోచన
- పాత అపార్ట్ మెంట్‌లకు స్టాంప్ డ్యూటీ వెసులుబాటు
- ముఖ్యమంత్రి గారితో చర్చించి తుది నిర్ణయం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## అసెంబ్లీకి రమ్మంటే భయమెందుకు

- చర్చటంలే ప్రెస్ క్లబ్‌లో పెడతారా
- కెటిఆర్, హరీష్ సెకండ్ బెంచ్ లీడర్స్
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ జగ్గారెడ్డి



**హైదరాబాద్,జూలై5( వెలుతురు):** తీవ్ర విమర్శలు, ప్రతివిమర్శలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కుతున్న క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో చర్చ జరగాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపుపై బీఆర్ఎస్ నేతలు చర్చకు భయపడుతున్నారని, అసెంబ్లీని తప్పించుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు అధికార

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి




**హైదరాబాద్,జూలై5( వెలుతురు):** అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

- ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం
- బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు
- ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీలో సరైన వేదిక
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన



**హైదరాబాద్, జూలై5 ( వెలుతురు):** ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రబుత్వం సిద్దంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
- ఈ చర్చకు కేసీఆర్ అవసరం లేదు...నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ ప్రతిసవాల్



**హైదరాబాద్,జూలై5(వెలుతురు):** వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు.

## 6 ఏళ్లలో రూ.20 వేల కోట్లకుపైగా అభివృద్ధి పనులు

- అభివృద్ధిలో కరీంనగర్‌ను నెంబర్ 1గా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ప్రజల అభ్యున్నతి కోసం స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తున్నా
- కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- వీణవంక, జమ్మికుంట గంద్రపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు ప్రారంభం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి



**హుజూరాబాద్ వెలుతురు జూలై 05:** గడిచిన 6 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.20 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. శనివారం రోజున ఉదయం హుజూరాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక బీఆర్స్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వాగతం పలికారు. ఆయనతో కలిసి జాతీయ ఉపాధి పథకం కింద వీణవంకలో రూ.78 లక్షల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సీసీ రోడ్లను, అట్లాగే జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి, ఇతర గ్రామాల్లో 78 లక్షల వ్యయంతో నిర్మించిన 13 అంతర్గత రోడ్లను ప్రారంభించారు. స్థానిక బీజేపీ నాయకుల నివాసాలకు వెళ్లి ముచ్చటించారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో ముఖ్యాంశాలు...

హుజూరాబాద్

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

- గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు
- బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ



**హైదరాబాద్,జూలై5( వెలుతురు):** భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు

## భూసమీకరణ ద్వారా మరో 20వేల ఎకరాలు

- స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం
- ఇందుకోసం 10వేల ఎకరాలు కేటాయింపు
- నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ
- ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ
- కిమ్స్ మెడకల్ కాలేజీ సహా 16 సంస్థలకు 65 ఎకరాలు
- చంద్రబాబు అధ్యక్షతన సిఆర్డిఎ సమావేశంలో ఆమోదం




**అమరావతి,జూలై5( వెలుతురు):** రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీగా పిలిచేందుకు ఆమోదం ఇచ్చారు. రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళ్తున్నట్లు- తెలిపారు. అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేందుకు

## భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

- పరాయి మగాడి మోజులు హత్యలు
- బాచుపపల్లిలో మరో ఘటన వెలుగులోకి



(మొదటి పేజీ తరువాయి..)

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు జూలై 05:

మావలకు చెందిన స్వామి కుమార్తె వినూత్న, కుమారుడు విధాత లు సైకిల్ మీద వెళుతుండగా ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నీటి గుంతలో ఇద్దరు చిన్నారులు మృతి చెందడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు.

# కొత్త స్టాంప్ విధానం రూపకల్పనకు కసరత్తు

హైదరాబాద్ వెలుతురు జూలై 05:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని భారతీయ స్టాంపు చట్టం 1899ను అనుసరించి తెలంగాణ సవరణ బిల్లు–2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్. లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి భారత ప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై భారత ప్రభుత్వం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్దత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్దతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్దంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

# అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయడానికి కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరవని సభలో చర్చ చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అందుకే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని చెప్పుతున్నాం. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

## అసెంబ్లీకి రమ్మంటే భయమెందుకు

పక్షాన్ని అసెంబ్లీ పెట్టాలని కోరుతాయని, కానీ అందుకు విపక్ష బీఆర్ఎస్ సిద్ధంగా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ పెడతా, ప్రతిపక్ష నాయకుడు రావాలి అంటున్నారు, కానీ కెసిఆర్ అందుకు సిద్ధంగా లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ చర్చను పక్కనపెట్టి ప్రెస్ క్లబ్‌కు, బోట్స్ క్లబ్‌కు రావాలని కేటీఆర్ పిలవడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇంకా రెండు రోజులు గడిస్తే... కల్లు దుకాణం దగ్గర రా అంటాడేమో కేటీఆర్, అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడి స్థానంలో సెకండ్ బెంచ్ నాయకులు మాట్లాడుతుండటాన్ని కూడా జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్, హరీష్‌రావు లాంటి నేతలు మొదటి బెంచ్‌కు చెందకుండా సెకండ్ బెంచ్‌లో ఉంటూ మాట్లాడుతున్నారు. అసలు అసెంబ్లీలో చర్చకు రావాలంటే వీళ్లెందుకు మధ్యలో వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్, కేసీఆర్ గతంలో ఆంధ్రావాళ్ళపై చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు వారి తీరుపై ప్రశ్నించారు. 'ఆంధ్రోళ్లను తిట్టింది నువ్వే. కాళ్లకు ముళ్ళు గుచ్చుకుంటే నోటితో తీయమన్నది కేసీఆర్. కానీ ఇప్పుడు నీళ్లను దొంగతనం చేసినవాళ్లను ఇంటికి పిలిచి విందు పెడుతున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పాలన కొనసాగించిందని, ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు. మా ఫోన్లు వింటూ మిారు పరిపాలించారు. ఇప్పుడు అదే మిా ఇంట్లో జరిగితే కోపం రాకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఇక చంద్రబాబు, కేసీఆర్ మధ్య సంబంధాన్ని గుర్తు చేస్తూ... 'కేసీఆర్ కూడా చంద్రబాబుకే శిష్యుడు. ఇద్దరూ యూత్ కాంగ్రెస్‌లో పనిచేశారు. రేవంత్ మిాద చంద్రబాబు కోవర్ట్ అన్న ఆరోపణలు మునుపు... మిా గత్నాని కూడా గుర్తు పెట్టుకోండని అంటూ విమర్శలు చేశారు. కేసీఆర్ పాలనలో చేసిన పద్దతులకు రేవంత్ ఇంకా ఓపికగా స్పందిస్తున్నారని, ఆయన గట్టిగా పట్టుకుని మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో చర్చ చేద్దామంటే... బయట వేదికలు ఎందుకని అన్నారు.

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సీఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ–లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు–గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మిా సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మిాకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మిారు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనుచరులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మిా గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మిా తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మిారు రండి మిాడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాల్గు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చింది.. ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మిారు ఇచ్చినట్లు–చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మిాకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మిారు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడ ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మిాలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు– చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్ట్ గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

## 6 ఏళ్లలో రూ.20 వేల కోట్లకుపైగా అభివృద్ధి పనులు

నియోజకవర్గంలోని వీణవంక మండలంలో జాతీయ ఉపాధి హామీ నిధుల కింద 78 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది. మిాకు తెలుసు... మోదీగారి ప్రభుత్వం రోడ్లకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. నేను ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉంటూ ఎక్కువ నిధులు కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చానంటే అవి రోడ్ల కోసమే. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తంగా 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిన. అందులో సింహభాగం గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, సీఆర్ఐఎఫ్ కార్యక్రమాల నిధులతోపాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు తీసుకొచ్చిన. ఎందుకంటే ఏ దేశమైనా, రాష్ట్రమైనా, జిల్లా, గ్రామమైనా రవాణా సౌకర్యాలు బాగుంటేనే అవి బాగుపడతాయి. నేను 5 ఏళ్ల ఎంపీగా ఉన్నప్పుడు రెండేళ్ల కాలాన్ని కరోనా మింగేసింది. అయినా ప్రజల కోసం మోదీగారిని ఒప్పించి భారీ నిధులు తీసుకొచ్చా... ఇప్పుడు కేంద్ర మంత్రిగా ఇంకా నిధులు తీసుకొచ్చే అవకాశం వచ్చింది. మొదటిసారి ఎంపీ అయినప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో రాష్ట్రమంతా తిరిగాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధిలో నెంబర్ 1గా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పనిచేస్తున్నా. అందుకోసం స్థానిక ఎమ్మెల్యేలందరితో కలిసి అన్ని గ్రామాలు, మండలాలను అభివృద్ధి చేస్తున్నా... అందులో భాగంగా CRIF నిధుల కింద 291 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 1341 కిలోమిాటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించిన. అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో పార్లమెంట్ నియోజకవర్గంలో 31 కోట్ల 13 లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్లను నిర్మించినం. మొత్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు దాదాపు 650 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీర్వాదంతో ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లకుపైగా ఖర్చు చేసినం. కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేలను ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నామో మిా అందరికీ తెలిసిందే. మరికొద్ది రోజుల్లోనే కరీంనగర్– జగిత్యాల రోడ్డ నిర్మాణ పనులను చేపట్టబోతున్నం. టెండర్ల ప్రక్రియ కూడా త్వరలోనే మొదలు కాబోతోంది. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్దే మా ధ్యేయం. అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు సిద్దంగా ఉన్నాం. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులతో కలిసి పనిచేస్తున్నా. ఎందుకంటే అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తే ప్రజలకు మరింత మేలు చేయొచ్చనే ఉద్దేశంతోనే పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నా...అందరూ సహకరించాలని, అంతిమంగా ఓట్లేసి గెలిపించిన ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేయాలని కోరుతున్నా...

## భూసమీకరణ ద్వారా మరో 20వేల ఎకరాలు

రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్డీఏ 50వ అథారిటీ– సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్టు నారాయణ వెల్లడించారు. ఈ భేటీకి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ– గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ– ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీకరించారని వివరించారు. అమరావతిలో 5 స్టార్ హోటళ్లకు అనుబంధంగా 10వేల మంది సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాజధాని పరిధిలోని అమరావతి మండలంలో 4, తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20, 494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. రాజధానిలో హైడెన్సిటీ– రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలోని ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లో దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ– రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు ఆమోదం తెలిపింది. ఇక, అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమిాపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ– ఆమోదం తెలిపింది. మందడం, తుళ్లూరు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఇసుక డ్రెడ్జింగ్ కోసం సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. ప్రకాశం బ్యారేజి ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ– పర్మిషన్ ఇచ్చింది. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మిాటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేసింది. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ– తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ– ఆమోదం తెలిపింది. అయితే, సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమిా, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమిా, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాల మేర భూ కేటాయింపులకు అథారిటీ ఆమోదం తెలిపింది. రాజధానిలోని ఈ–15 రహదారిపై 6 లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజుల స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించడానికి ఆమోదం లభించింది. మందడం, తుళ్లూరు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన ఆమోదం అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల కోసం ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు అనుమతి ఇచ్చారు. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మిాటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ– తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ– ఆమోదం ఇచ్చింది. రాజధానిలోని ఈ–15 రహదారిపై 6 లైన్ల ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం లభించింది.

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ. 1.49 కోట్లు– ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు– చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు.హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడారు.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలను ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోదీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిక న్యాయ తుక్కుదేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మిాడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చినవారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచందర్రావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికి అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్నాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోయిందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచందర్‌రావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీ–లు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.

## భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

హైదరాబాద్,జూలై5( వెలుతురు):

ఈ మధ్య ప్రియుడి కోసం భార్యలు కట్టుకున్న భర్తలను క్రూరంగా హతమారుస్తున్న ఘటనలు వెలుగు చూస్తేనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఓ ఘటన నారాయణపేట జిల్లా పరిధిలో చోటు– చేసుకుంది. ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు కట్టుకున్న భర్తని దారుణంగా హత్య చేసింది ఓ భార్య. భర్తను హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేసింది. తాగిన మత్తులో ఉన్న భర్త ఛాతిపై కూర్చొని గొంతు నులిమి కిరాతకంగా చంపింది. కర్ణాటక సరిహద్దులోని నారాయణపేట జిల్లా(మండలం) కోటకొండ గ్రామానికి చెందిన అంజిలప్ప(32)కు ధన్వాడ మండలం రాంకిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన రాధతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లోని బాచుపల్లికి వచ్చారు. ఇక్కడే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో రాధ ధన్వాడకు చెందిన ఓ యువకుడితో వివాహేతర బంధం పెట్టుకుంది. ఈ విషయం కాస్త అంజిలప్పకు తెలిసింది. దీంతో ఆ యువకుడితో మాట్లాడొద్దని అంజిలప్ప రాధను మందలించాడు. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవాలని భార్య ప్లాన్ వేసింది. గత నెల 23న తాగిన మత్తులో ఉన్న భర్త అంజిలప్పను పడుకుని ఉండగా.. గొంతు నులిమి హత్య చేసింది.తన భర్త ఆకస్మాత్తుగా చనిపోయాడని అందరినీ నమ్మించింది. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లింది. మృతదేహం గొంతుపై ఉన్న గాయాలు గమనించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో గొంతుపై ఒత్తిడి చేయడం వల్ల అంజిలప్ప మరణించినట్లు– తేలింది. దీంతో భార్యను అనుమానించిన పోలీసులు.. తమదైన రీతిలో విచారించారు. భర్తను తానే చంపినట్లు భార్య రాధ ఒప్పుకుంది. తన ప్రియుడితో మాట్లాడ వద్దని మందలించడం వల్లనే చంపానని చెప్పింది. ఆమెను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్ కు తరలించారు.

వెలుతురు

# శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

**- మున్సిపల్ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం**



**హైదరాబాద్,జూలై5( వెలుతురు):**

కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ- హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలన్నారు.

## ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి

**- రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,జూలై5( వెలుతురు):**

ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి ఉంటారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమావేశమయ్యారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ పరిపాలనా అధికారుల నియామకాన్ని చేపట్టినట్లు- పేర్కొన్నారు. వీఆర్‌వో, వీఆర్‌ఏలుగా పని చేసినవారికి జీపీవోలుగా అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక పరీక్ష ద్వారా 3,454 మంది అర్హత సాధించారని వెల్లడించారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు వీఆర్‌వో, వీఆర్‌ఏలకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అర్హత పరీక్ష త్వరలోనే నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు.

## డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?

**- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క**



**హైదరాబాద్,జూలై5( వెలుతురు):**

కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే...ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటని మంత్రి సీతక్క సెటైర్ వేశారు. మంత్రి సీతక్క ప్రజా భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీ-ఆర్ స్పందించిన తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీ-ఆర్ కు అర్థం కానట్లు- ఉందని, విదేశాలలో ఉన్న కేటీఆర్ తెలంగాణకు వచ్చినట్లు- చెప్పేందుకే ప్రెస్ మీట్ పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్ లో చర్చించడానికి కాదని, అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటని ఆమె అన్నారు. 72 గంటల డె÷-లడైన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని, డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉందని, నీ సొంత చెల్లే ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రాడా... సమస్యల పై చర్చిందాం రా అంటే భయమెందుకు అని ఆమె ప్రశ్నించారు.

## దుర్గాబాయ్ దేశముఖ్ మహిళాసభ

**- ఒకేషనల్ కోర్సులకు దరఖాస్తులు**

**హైదరాబాద్,జూలై5( వెలుతురు):**

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ వర్కర్ , ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవ తరగతి అని వివరించారు. రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యూజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 15వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8309037134, 6805895867 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనాధికారులు

- **విఆర్‌వో, విఎవోలకు మరో అవకాశం**
- **రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి భేటీ**

**హైదరాబాద్ వెలుతురు జూలై 05:**

గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి ( జీపీవో) ను నియమిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకోసం గతంలో విఆర్‌వో ,విఎవో గా పనిచేసినవారికి జీపీవోలుగా అవకాశం కల్పించడానికి ప్రత్యేక పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో 3,454 మంది అర్హత సాధించారని తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు విఆర్‌వో, విఎవో లకు మరో అవకాశం కల్పించి ఇందుకు సంబంధించి అర్హత పరీక్ష త్వరలో నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ కార్యదర్శి డి ఎస్ లోకేష్ కుమార్‌తో కలిసి రెవెన్యూ సంఘాలతో సమావేశమై ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారిని నియమించడంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విఆర్‌వో విఎవో వ్యవస్థను రద్దు చేసి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలను చేరువ చేయడానికి ప్రజా కోణంలో నిర్ణయాలు తీసుకొని గ్రామ పాలనా అధికారుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మీ అందరి సహకారంతో రెవెన్యూ సదస్సులు విజయవంతమయ్యాయని సంతృప్తి వ్యక్తం చేశారు. భూ భారతి ఫలితాలు ప్రతి పేదవాడికి చేరేలా చట్టం అమలుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. పదవులు శాశ్వతం కాదని పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న సంస్కరణలు విధాన పరమైన నిర్ణయాలు పదిమందికి మేలు జరిగేలా ఉండాలన్నారు. సమావేశంలో తెలంగాణ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, కె. గౌతమ్ కుమార్, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి. లచ్చిరెడ్డి, కె. రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రాములు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. రామ్‌రెడ్డి,వి. భిక్షం, ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు పి.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు నిరంజన్, రాష్ట్ర నాయకులు రమణరెడ్డి , రామకృష్ణా రెడ్డి, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సిసిఎల్ఎ యూనిట్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆర్. రాంబాబు, క్రిష్ణచైతన్య, తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జి. ఉపేందర్ రావు. లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ లో ఆర్టీసీ లో 151 మండల మహిళా సంఘాల గ్రూప్ లకు (అద్దె బస్సుల యజమానులకు) 1.05 కోట్ల రూపాయలు చెక్కును అందజేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

**మహిళా రచయితలు కవులు రాసిన మహా లక్ష్మి (మహిళా సాధికారత లో ప్రగతి చక్రాలు) పుస్తకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క**

**హైదరాబాద్ వెలుతురు జూలై 05:**

ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించిన తర్వాత రాష్ట్రంలో మహిళలంతా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుండడంతో ఆర్టీసీ మహిళలకు ఉచిత ప్రయాణంపై మహిళా కవులు, రచయితలు రాసిన కవిత ను చదివి వినిపించిన మంత్రి







పొన్నం ప్రభాకర్..

చేతి గుర్తుకు ఓటేసినందుకు చెయ్యేత్తితే చాలు బస్సు ఆపుతున్నారు... సగౌరవంగా బస్సెక్కుతున్నామన్న మహిళలు

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం..

మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ మరోసారి బతికింది

త్వరలోనే దాదాపు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసిన రికార్డు నమోదు కాబోతుంద. 6500 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం నమోదు కాబోతుంది..ఈ డబ్బులు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది..

తెలంగాణ వ్యాప్తంగా గ్రామ గ్రామాన సంబరాలు నిర్వహించాలి ఈ మహా లక్ష్మి పథకం విజయవంతం కావడం కోసం డ్రైవర్లు ,కండక్టర్ లు చాలా కష్టడుతున్నారు వారికి అభినందనలు ఆర్టీసీ లో కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం.. కొత్త నియామకాలు చేస్తున్నాం. మహిళలకు ఎక్కడికిపోవాలన్న ఆర్టీసీ ఉచిత బస్సును వాడుకుంటున్నారు ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి పోతుంది.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం 48 గంటల్లో ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. వారం రోజుల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసిన టార్గెట్ నిండుతుంది.. క్షేత్ర స్థాయిలో ఆర్టీసీ మరియు మహిళా సంఘాల తరుపున సంబరాలు చేయాలి. మహిళలు ఎందుకు బస్సు యజమానులు కావద్దని నేను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క అధికారులు కలిసి ఆర్టీసీ బస్సులకు మహిళా సంఘాల యజమానులను చేశాం ఇప్పటికే 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా నడుస్తున్నాయి కొత్త బస్సులు తీసుకొస్తున్నాం.. నియామకాలు చేపడుతున్నాం.. మహిళా డ్రైవర్లు కూడా వచ్చారు. జంట నగరాల్లో 5 వేల ఈవీ ఆటోలు అనుమతి మహిళలకే కేటాయిస్తాం.. వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తాం హైదరాబాద్ లో పొల్యూషన్ తగ్గించేందుకు ఇది మంచి కార్యక్రమం.. రవాణా శాఖ ద్వారా ఈ కార్యక్రమం చేపడతాం.. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం ,ప్రయాణికుల భద్రత , ఆర్టీసీ పరిరక్షణ తో ముందుకు పోతున్నాం..ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో మహిళా సంఘాల ద్వారా చర్చ చేయాలి మా నియోజకవర్గంలో 270 మహిళా సంఘాలు ఉన్నాయి.. ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నాం.. ఆ స్టీల్ బ్యాంక్ లో అన్ని రకాల వస్తువులు ఉంటాయి.. త్వరలోనే పూర్తి స్థాయిలో ప్రారంభిస్తాం



# ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

**- ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం**

**- కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేందరమంత్రి పీయూష్**

**న్యూఢిల్లీ,జూలై5( వెలుతురు):**

ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్ని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన




దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎ÷-లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## అమర్‌నాథ్ మార్గంలో ప్రమాదం

**- వరుసగా ఢీకొన్న బస్సులు**

**శ్రీనగర్,జూలై5( వెలుతురు):**

అమర్‌నాథ్ యాత్రికులు వెళ్తోన్న బస్సులకు ప్రమాదం జరిగింది. వరుసగా ఒకదానినొకటి ఐదు బస్సులు ఢీకొనడంతో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్లోని రాంబన్ జిల్లా చందర్‌కోట్ వద్ద పహల్గాం బేస్ క్యాంప్‌నకు వెళ్తుండగా ఈ ఘటన చోటు-చేసుకుంది. క్షతగాత్రులను రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాత్రికులు అల్పాహారం చేయడం కోసం చందర్‌కోట్ వద్ద వాహనాలు నిలిపిఉంచారు. అప్పుడే ఒక



బస్సు నియంత్రణ కోల్పోయి, ఆగిఉన్న వాటిని ఢీకొట్టింది. దాంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో యాత్రికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగి నప్పటికీ బాధితుల్లో ఎక్కువమంది యాత్రను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని రాంబన్ పోలీసు ఉన్నతాధికారి కుల్బీర్‌సింగ్ వెల్లడించారు. అయితే కొందరికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ఆగిపోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇక దెబ్బతిన్న బస్సులను మార్చడంతో యాత్ర ప్రారంభమైనట్లు- చెప్పారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య 5,880 మందికి పైగా భక్తుల తొలి బ్యాచ్ బుధవారం జమ్ము నుంచి బయల్దేరింది. సాధారణంగా యాత్రికులు పహల్గాం మార్గంతో పాటు- బాల్తాల్ మీదుగా ప్రయాణిస్తుంటారు. ఈ రెండు మార్గాలను ఇప్పటికే 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి భద్రతను మరింత పటిష్ఠం చేసినట్లు- జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు.

# సంపాదకీయం..

## ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా ?

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాల్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి.

మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చున్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి. అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్సకు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్ధతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

## వారసత్వ ఆస్తి కేసులో సైఫ్‌కు చుక్కెదురు

**- ఎనిమీ ప్రాపర్టీపై వేసిన కేసు కొట్టివేత**



**భోపాల్,జూలై5( వెలుతురు):** దివంగత క్రికెటర్ పటౌడీ కుమారుడు బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి హక్కులు సంక్రమిస్తాయి. ఎనిమీ ప్రాపర్టీ కింది ఇవి దఖలు పడ్డాయి. దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15వేల కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటు-ంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీఖాన్(సైఫ్ తా)ను వివాహమాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటు-ంబానికి దక్కాయి. అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబసభ్యులు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా దీనిని కోర్టు తిరస్కరించడంతో ఇక ఆశలు వదులుకోవాల్సిందే.

## జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి

**- జూలై5న రచయిత జయంతి**



**విజయవాడ,జూలై5( వెలుతురు):** జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. వీరిది దేశభక్తుల కుటుంబం. తండ్రి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. పేదరికంతో చినిగిన బట్టలు వేసుకున్నందుకు తరగతి గదిలో జరిగిన అవమానాల కారణంగా 8వ తరగతి అభ్యసిస్తున్నప్పుడు మధ్యలోనే చదువు ఆపివేశారు. బతుకు పోరాటం కోసం కూలీగా పనిచేశారు. తిండి కోసం సైన్యంలో చేరారు. 1948లో వివాహం అనంతరం తెనాలి చేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేశారు. కొన్నాళ్ళ తర్వాత ఒక పత్రికకు ఉపసంపాదకుడుగా పనిచేశారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్నాళ్ళు ఒక కంపెనీలో సేల్స్‌మన్‌గా, ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో కళాకారునిగా చేరినారు.పేదరికం నుంచి జ్ఞానపీఠ్ అవార్డు వరకు అతను సాగించిన జీవన సమరం ఎన్నో మలుపులు తిరిగింది.భరద్వాజ తన తొలి కథను 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం అధికంగా ఉన్నది. చిన్నప్పుడు తాను పడ్డ కష్టాలు, బాధలు రావూరి రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయన రచనలో సాహిత్యమే కాదు, సాంఘిక విలువలూ కనిపిస్తాయి. రావూరి భరద్వాజను నిలబెట్టే రచనల్లో అతి ముఖ్యమైనది పాకుడురాళ్లు నవల. భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం 'జ్ఞానపీఠ అవార్డు' అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజం డాక్టర్ రావూరి భరద్వాజ. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత సంచలన నవల 'పాకుడు రాళ్ళు' ఏప్రిల్ 17, 2013న ఈయనకు ప్రకటించబడ్డ జ్ఞానపీఠ్ అవార్డు తెలుగు సాహిత్యానికే గర్వకారణం. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డిల సరసన ఇతన్ని ఈ అవార్డు చేర్చిననూ రచనా ప్రపంచంలో ఇతని శైలి మాత్రం అంతకంటె గొప్పది.

## మసూద్ అజహర్, హాఫీజ్ సయీద్‌లు ఎక్కడ ?

**- మా దగ్గరే ఉంటే అడ్రస్ చెప్పండి**

**- పాక్ నేత బిలావల్ భుట్టో వ్యంగ్య వ్యాఖ్యలు**

**లాహోర్,జూలై5( వెలుతురు):** మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ ముఠా అధినేత మసూద్ అజార్, లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌లు ఎక్కడున్నారో చెప్పాలని ఆ దేశ మాజీ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో అన్నారు. వీరు పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నారని భారత్ ఎన్నిసార్లు చెబుతున్నా.. పాక్ మాత్రం దాన్ని అంగీకరించట్లేదు. తాజాగా బిలావల్ భుట్టో కూడా మరోసారి అబద్దాలతో ముందుకు వచ్చి అమాయకత్వం నటించారు. మసూద్ ఎక్కడున్నాడో తమకు తెలియదని అంటున్నారు. అతడు పాక్‌లో ఎక్కుడున్నాడో భారత్ చెబితే సంతోషంగా అరెస్టు చేస్తామంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిలావల్ భుట్టో ఈ వ్యాఖ్యలు చేశారు. హాఫీజ్ సయీద్ స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతడు పాక్ కస్టడీలోనే ఉన్నాడు. ఇక, మసూద్ అజార్ విషయానికొస్తే అతడు ఎక్కుడున్నాడో మేం గుర్తించలేకపోతున్నాం. అరెస్టు చేయలేకపోతున్నాం. గతంలో జరిగిన కొన్ని ఘటనలను గుర్తుచేసుకుంటే.. బహుశా అతడు అఫ్గానిస్థాన్‌లో ఉండి ఉంటాడని భావిస్తున్నాం. ఒకవేళ అతడు పాక్ గడ్డ పైనే ఉన్నట్లు- భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే.. మేం సంతోషంగా అతడిని అరెస్టు చేస్తాం. కానీ, న్యూదిల్లీ ఆ వివరాలు ఇవ్వదని అంటూ భుట్టో ఆరోపణలు చేశారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా చేపట్టిన సంగతి తెలిసిందే. పాక్, పీఓకేలోని జైషే, లష్కరే ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఉగ్రముఠాల ప్రధాన కార్యాలయాలు ధ్వంసమయ్యాయి. అంతేకాదు.. భారత్ దాడుల్లో తమ కుటుంబంలో 10 మంది చనిపోయారని మసూద్ అజార్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల వేళ.. భుట్టో తాజాగా చేసిన వ్యాఖ్యలు దాయాది ద్వంద్వవైఖరికి అద్దం పడుతున్నాయి. పాక్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా అధినేత అయిన మసూద్.. భారత్‌లో పలు భీకర దాడులకు సూత్రధారి. 1995లో భారత్ అతడిని అరెస్టు చేసింది. అయితే, 1999లో కొందరు ఉగ్రవాదులు విమానాన్ని హైజాక్ చేసి అతడిని విడిపించుకున్నారు. ఆ తర్వాత అతడు జైషేను స్థాపించాడు. 2001లో పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి, 2008లో ముంబయిలో జరిగిన బాంబు పేలుళ్లలోనూ ఇతడి ప్రమేయం ఉంది. 2019లో మసూద్‌ను ఐరాస అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అయినా అతడిని అప్పగించడంలో పాక్ మెలికలు పెడుతునే ఉంది.





## అతనిదంతా క్రిమినల్ మనస్తత్వం

**- క్రికెటర్ షమీపై మాజీ భార్య హసీన్ జహాన్**





**కోల్‌కతా,జూలై5( వెలుతురు):** టీమ్‌ఇండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీపై అతడి మాజీ భార్య హసీన్ జహాన్ సంచలన ఆరోపణలు చేశారు. అతడో కర్కశ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని దుయ్యబట్టారు. ఇటీవల విడాకుల సందర్భంగా తనకు ఇచ్చే భరణం సరిపోదని ఆమె తెలిపింది. తాజాగా అతడు వ్యక్తిత్వం లేని, క్రూరమైన మనస్తత్వం కలిగిన వాడని, అందుకే తనను ఎంతగానో వేధించాడని ఆమె ఆరోపించారు. వీరి విడాకుల కేసుకు సంబంధించి ఇటీవల కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. 2018లో హసీన్ అతడిపై గృహహింస కేసు పెట్టింది. దీనిపై కొన్నేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇటీవల హసీన్, ఆమె కుమార్తె సంరక్షణ కోసం రూ.4 లక్షలను భరణం కింద చెల్లించాలని షమీని కలకత్తా హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో షమీని విమర్శిస్తూ హసీన్ జహాన్ ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ చేశారు. గత ఏడేళ్లుగా మన మధ్య న్యాయపోరాటం జరుగుతోంది. నీ క్యారెక్టర్ లేనితనం, దురాశ, క్రూరమైన మనస్తత్వంతో సొంత కుటుంబాన్నే చేజేతులా నాశనం చేశావ్. మమ్మల్ని చంపడానికి, మా పరువు తీసి వేధించడానికి, నన్ను ఓడించడానికి నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌కు డబ్బు ఇచ్చి ఉంటావ్. దానివల్ల నువ్వు ఏమైనా సాధించావా? పురుషాధిక్య సమాజంలో నాపై నిందలేసి నువ్వు మద్దతు కూడగట్టు-గలవేమో..! కానీ, ఏదో ఒకరోజు నీకు కూడా కష్టకాలం మొదలవుతుంది. అప్పుడు నీకు అండగా నిలిచినవాళ్లే నిన్ను తరిమేస్తారు. చట్టంపై నాకు నమ్మకం ఉందని షమీని ఆమె దుయ్యబట్టారు. క్రిమినల్స్, వేశ్యలకు నువ్వు ఇచ్చిన డబ్బును.. మన కుమార్తె చదువు కోసం వెచ్చించి ఉంటే, మన భవిష్యత్తు కోసం ఉపయోగించి ఉంటే ఇప్పుడు మన జీవితం ఎంతో బాగుండేది. మనమంతా ఎంతో మర్యాదగా జీవించేవాళ్లం అంటూ హసీన్ జహాన్ రాసుకొచ్చారు. నాకు ఆ భగవంతుడు ఎంత ధైర్యాన్ని, సహనాన్ని ఇచ్చాడో చూడు. నిజం కోసం నేను ఏళ్లతరబడి పోరాడుతూనే ఉన్నాను... ఉంటాను కూడా. అందుకే, నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌తో చేతులు కలిపినా నన్ను ఏమీ చేయలేకపోతున్నావ్. ఈ 2014లో హసీన్‌తో షమీకి వివాహమైంది. వీరికి కుమార్తె జన్మించింది. అయితే, ఆ తర్వాత వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయండి

**- ఆరు నెలలు దాటినా చిత్తశుద్ధి ఏదీ**

**- సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామ్ లేఖ**



**హైదరాబాద్,జూలై5( వెలుతురు):** ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం తక్షణమే వాటిని అమలు చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని .రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ-లను నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. 100 రోజుల్లో 6 గ్యారంటీ-లు అమలు చేసి తీరుతామని చెప్పి.. 600 రోజులైనా అమలు చేయలేదని విమర్శించారు. 6 గ్యారంటీ-ల్లో భాగంగా 63 అనుబంధ హామీలను ప్రకటిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో ఊరూరా కరపత్రాలు పంచారని ఎద్దేవా చేశారు. అన్ని వార్తా పత్రికల్లో మొదటి పేజీల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఏ ఒక్క గ్యారంటీ-ని పూర్తిగా అమలు చేయలేదన్నారు. తమను మోసం చేశారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని రామచందర్‌రావు లేఖలో పేర్కొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేయండి

**- ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారిని వారి నివాసంలో కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 05:** గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నిటిని విడుదల చేయాలని కోరుతూ ఈరోజు ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారిని వారి నివాసంలో కలిసి విజ్ఞప్తి చేసినట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్సు పూర్తయిన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాల కోసం కళాశాలలకు వెళితే పూర్తి ఫీజులు చెల్లిస్తేనే ఒరిజినల్ ధృవపత్రాలు ఇస్తామని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నాయన్నారు. రెండు వేల కోట్లకు టోకెన్లు ఇచ్చి మరీ నిధులు విడుదల చేయకపోవడం సరికాదన్నారు. బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయంబర్స్మెంట్ మొత్తాన్ని చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని లింగంగౌడ్ కోరారు.

## బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు




**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూలై 05:** మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో, జులై 6, ఆదివారం రోజు, ఉదయం 10 గంటలకు, 135 గ్రామాలు 37 అసెంబ్లీల, నుండి 540 మందితో, బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు నాగోల్ లోని, మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయం లో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు గారి అధ్యక్షతన నిర్వహించలని నిర్ణయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమనికి, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో జూన్ 15 న, మాస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ యువకులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనబోతున్నారు అని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గోద మల్లికార్జున్ గౌడ్ తెలపడం జరిగింది..

## బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**హైదరాబాద్ వెలుతురు జూలై 05:** తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రధసారధి గా నియమితులైన ఎన్ రామచందర్ రావు ని శనివారం రోజున రాష్ట్ర కార్యాలయంలో కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం మరియు బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్.



శంషాబాద్ మండల గౌడ్స్ సంక్షేమ సంఘం పాలకవర్గ సమావేశములో సంఘ మండల అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారము చేస్తున్న పంతంగి విఠలయ్య గౌడ్ ఉపాధ్యక్షులు గా మందడి శివకుమార్ గౌడ్, కమ్మదనం దేవేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా రాళ్లబండి పవన్ కుమార్ గౌడ్ మరియు ఇతర పాలకవర్గ సభ్యులు
**శంషాబాద్ వెలుతురు జూలై 05:**

## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

**- పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్**

**న్యూఢిల్లీ,జూలై5( వెలుతురు):**



ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పై మూడు పార్టీలు స్పష్టత ఇవ్వాలి

### మేకపోతుల నరేందర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు



**హైదరాబాద్ వెలుతురు జూలై 05:** రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు విధానం పై స్పష్టమైన వైఖరిని చెప్పకపోవడం విచారకరం అన్నారు, లాల్ బహుదూర్ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నిన్న జరిగిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీ లకు 42% శాతం రిజర్వేషన్స్ పై ప్రకటన చేస్తారని బీసీలు ఆశించారు. కానీ కనీసం స్థానిక బీసీ రిజర్వేషన్ల పై కాంగ్రెస్ అధినాయకులు స్పందించకపోవడం శోచనీయం, మరొక వైపు బీజేపీ బీసీని ముఖ్యమంత్రి చేస్తానని ఉదరగొట్టి కనీసం పార్టీ అధ్యక్ష పదవి కూడా ఇవ్వలేదు బీజేపీ నిజ స్వరూపం తెలిసిన బీసీ నాయకులు ఎవ్వరు కూడా బీజేపీని నమ్మలేదు, ఇకపై బీజేపీ పార్టీ పై బీసీలకు నమ్మకం లేదు, స్థానిక బీసీ రిజర్వేషన్ల సుప్రీంకోర్టువిధించిన 50 శాతం సీలింగు తీర్పు పై స్టే తెచ్చిన బీసీల మేధావి డా": పుంజల వినయ్ కుమార్ స్టే ను సుప్రీం కోర్టులో విత్ డ్రా చేసుకొని వచ్చి కనీసం బీసీ రిజర్వేషన్ల కోసం అమలు పరచడానికి సాధించడానికి కనీసం ఒక్క అద్వకెట్ ను కూడా నియమించలేదు, నాటి అధికార టిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు నేడు బీసీల కోసం అంటూ ప్రగల్బాలు పలుకుతున్నారు, బీఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు 34శాతం ఉన్న స్థానిక రిజర్వేషన్లు కాస్తా 18శాతంగా పంచాయతీ ఎన్నికల్లో, జిల్లా పరిషత్, మండల పరిషత్తు మున్సిపల్ కార్పొరేషన్స్, ల్లో 22శాతానికి పరిమితం చేసి ఉన్న రిజర్వేషన్ల సిస్టమ్ ను తుంగలో తొక్కి నేడు స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్స్( టీఆరెస్) బీఆర్ఎస్ పార్టీ మొసలి కన్నీరు కార్చడం చాలా హాస్యాస్పదంగా ఉంది అన్నారు, బీసీ సమాజానికి అపారమైన నష్టం వాటిల్లిందని ఎందరో ఉత్సహవంతులైన బీసీ నాయకులు స్థానిక సంస్థల్లో నష్టపోయారు అని ఆయన మాట్లాడుతూ అన్నారు, ఈ కార్యక్రమంలో మేకపోతుల నరేందర్ గౌడ్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దాసరి మూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, పెంట అజయ్ పటేల్ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు,మట్టా రాజు యాదవ్ బీసీ యువజన సంఘం అధ్యక్షులు,పొగుల సైదులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అన్నగౌడ్ నారగౌడ్, రాజగౌడ్, లవ కుమార్ ముషీరాబాద్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం రూపొందించి కళాకారుల సమస్యలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది

### - మంత్రి జూపల్లి కృష్ణారావు




**హైదరాబాద్ వెలుతురు జూలై 05:** తెలంగాణ కళాకారుల సమస్యలు పరిష్కరించాలని వెంటనే సమగ్ర సాంస్కృతిక విధానం తీసుకురావాలని జానపద అకాడమీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 5 న రవీంద్రభారతి లో తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకుల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమం తెలంగాణ జానపద సకల కళల కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు జానపద కళాకారుల జాక్ చైర్మన్ మురళీధర్ దేశ్పాండే మాట్లాడుతూ..11 ఏళ్లుగా తెలంగాణ ప్రభుత్వాలు కళాకారుల సమస్యలు చర్చించేందుకు



ముందుకు రాలేదని తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం లో కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని గుర్తిపు కార్డు ఇవ్వాలని, కళాకారులకు పింఛన్లు ఇవ్వాలని తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని రవీంద్రభారతి లో ప్రజా కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు పాలకులు కళాకారులను ఉపయోగించుకుని కరివేపాకు లా తీసివేసినారని అన్నారు దీనజనోద్ధరణకే తాము పుట్టినట్లుగా పోజులు పెట్టి అద్దగోలుగా హామీలిచ్చి పదువులకోచ్చి పేద కళాకారులను ఉద్యమకారులను , గ్రామీణ జానపద యక్షగాన కళాకారులను "వాడుకోవడం తప్ప కళాకారులను ఆదుకోవడంలో..12 ఏళ్ల పాలకుల పాపమే కళాకారుల శాపమైంది అని అన్నారు న్యాయం చేసేదెవరు? పాలకులంతా ఒకే తాను గుడ్డలే.. అని రుజువైందనిఅన్నారు కళాకారులకు తీవ్ర అన్యాయం జరుగుతుంటే..భాషా సాంస్కృతిక శాఖ 11 ఏళ్లుగా నియంతృత్వం కొనసాగుతుందని ఇలా ఉండడాన్ని ఉపేక్షించిన ఈ ప్రభుత్వాలదే తప్పు అని అన్నారు తక్షణమే వారిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు 11 ఏళ్లుగా సంక్షేమం ఎరుగని కళాకారులు ? అని అన్నారు తక్షణమే సమస్యలు చర్చించేందుకు ముందుకు రావాలని కోరారు అందుకు తెలంగాణ ప్రోహిబిషన్ %ఆ% ఎక్సైజ్ పర్యాటక , బాషా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి వినతి పత్రం అందజేశారు కళాకారుల సమస్యలు విని అతి త్వరలో..తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం పై తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు పింఛన్లు మంజూరు చేస్తామని కళాకారుల సమస్యలు చర్చించేందుకు ప్రభుత్వం నుండి చోరవతీసుకుంటానని కళాకారులకు సత్వర న్యాయం చేయాలని నావైపు నుండి ప్రయత్నం చేస్తానని అన్నారు మాజీ యంఏల్ఎ కటకం మృత్యుంజయ గారు మాట్లాడుతూ కేరళ కర్ణాటక లా జానపద అకాడమీ ఏర్పాటు చేయాలని తెలంగాణ సినిమాను రూపుదిద్దాలని హైదరాబాద్



ఫిలిం ఫెస్టివల్ తెలంగాణ ఫిలిం ఆర్కేవ్స్ నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కృషి చేయాలని అన్నరు తెలంగాణ లో ఆగష్టు 22 న జానపద దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 500 మంది కళాకారులు హాజరయ్యారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 వరకు ధర్నా నిర్వహించారు రవీంద్రభారతి లోనే బోజనాలు చేసి మంత్రి జూపల్లి కృష్ణారావు వచ్చి కళాకారులకు హామీ ఇచ్చి తర్వాత ధర్నా ముగించారు

## జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె లో వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గోనండి

### తెలంగాణ చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ పిలుపు

**హైదరాబాద్ వెలుతురు జూలై 05:** శనివారం రోజున హైదరాబాద్ లోని వృత్తిదారుల భవన్ లో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వృత్తి సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎం వి రమణ మాట్లాడారు. ఎన్నో ఏండ్లుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సర్కార్ రద్దు చేసి కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చారని వాటి వలన కార్మిక హక్కులు పూర్తిగా హరించబడతాయన్నారు. కనీస వేతనాలు పొందలేరని, కార్మికులు యూనియన్ పెట్టుకునేటువంటి హక్కు లేకుండా చేస్తుందని, కార్మికులని కట్టు బానిసలుగా చేసేటువంటి ఈ లేబర్ కోడ్ లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ రిజర్వేషన్ లేకుండా చేసేటువంటి విధానాన్ని వ్యతిరేకించాలన్నారు. విద్యుత్ బిల్లులు కూడా కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చింది. ఇది విద్యుత్తు సంస్థను రాష్ట్రాల చేతిలో లేకుండా చేసి కేంద్రం తన గుప్పెట్లకు తెచ్చుకొని కార్పొరేట్ శక్తులకు అమ్మాలని ఈ బిల్లు తీసుకొచ్చారు. పేదలకు, వృత్తిదారులకు ఇచ్చే ఉచిత సబ్సిడీ పథకాలు రద్దవుతాయని తెలియజేశారు. ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ విధానాలు వృత్తిదారులకు



ఉరితాళ్ళు గా మారుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున జూలై 9 సమ్మెలో సమస్త వృత్తిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్

**వరంగల్,జూలై5( వెలుతురు):**

మంత్రి సీతక్కకు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం



మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఫేక్ అని తేలింది. ఇలాంటి లేఖ ఏదీ తాము రాయలేదని ఇప్పుడు మావో అధికార ప్రతినిధి పేరుతో ఓ లేఖ విడుదలయ్యింది. ఆ లేఖ మేం రాయలేదంటూ మరో లేఖ విడుదల చేయడంతో ఫేక లేఖ ఎవరిదన్నది ఇప్పుడు బయటపడాల్సి ఉంది. మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు రిలీజ్ చేసిన లేఖపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ క్లారిటీ- ఇచ్చారు. ఈ మేరకు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ- పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన తాము రాయలేదని.. మా పార్టీకీ, ఆ లేఖకు ఎలాంటి సంబంధం లేదని తాజా లేఖలో స్పష్టం చేశారు. అలాగే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావ్ అలియాస్ లొంగుబాటులో వాస్తవం లేదని తెలిపారు.

## భారీ వర్షాలు వరదలతో హిమాచల్ అతలాకుతలం

**- వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు**

**- ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి**

**- 700 కోట్లకు పైగానష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్**

**సిమ్లా,జూలై5( వెలుతురు):** హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు



కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్స్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు- సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. ఇప్పటికే పలు మార్లు రెడ్, ఆరంజ్ రెయిన్ అలర్ట్స్ జారీ చేశారు.

# కార్తె ముగసినా కానరాని 'ఆరుద్ర' పురుగులు

- పరిరక్షణకు రైతుల తోడ్పాటు అవసరం..
- షేక్ యాస్మిన్, ఎంఎఓ, నెల్లికుదురు.
- సేంద్రియ సాగుతో పునరుద్ధరణ..
- మహేందర్, ఎంఎఓ,ఇనుగుర్తి.



**నెల్లికుదురు / ఇనుగుర్తి జూన్ 5,వెలుతురు:** ఆరుద్ర కార్తె వచ్చిందంటే అరుణారుణ ఎర్రని అందమైన ఆరుద్ర పురుగులు భూమిపై బుడిబుడి నడకలతో అబ్బురపరిచేవి.పిల్లలైతే వాటిని పట్టుకొని మురిసిపోయేవారు. శరీరంపై పాకించుకుంటూ సీసాలలో వేసి ఆడుకునేవారు.ఆరుద్ర కార్తె లో ఎక్కువగా కనబడటం వలన వీటికి ఆరుద్ర పురుగులని పేరు వచ్చిందని ప్రతీతి. పంటలకు మేలు చేసేవైనందున రైతు మిత్రులని,కర్షక నేస్తాలని కూడా పేరుంది.ఒకప్పుడు వర్షాకాలం ప్రారంభ సమయంలో ఎటు చూసినా కనిపిస్తుండే ఆరుద్ర పురుగుల దర్శనం ఇప్పుడు గగనమై పోయింది.సుతి మెత్తని దేహంతో నేలపై కదిలాడే రైతు మిత్ర ఆరుద్రలు ఈ తరం వారికి పరిచయం లేకుండా పోతున్నాయి.ఆరుద్ర కార్తె ప్రవేశించి నేటితో 15 రోజులు పూర్తయి ముగిసిపోతోంది. అయినా ఆరుద్ర పురుగులు అడ్రసే లేదు. నిజానికి ఆరుద్ర పురుగులు కనిపించడానికి రా బోయే వర్షాలకు సూచనగా భావిస్తారు. ఆరుద్ర పురుగులు అన్నదాత నేస్తాలు. ఇవి చెట్లను, పంటలను చీడపీడల నుంచి రక్షించడం వలన ఆవరణ వ్యవస్థకే కాకుండా ఆర్థిక వ్యవస్థ పైన ప్రభావాన్ని చూపుతాయి. అందుకే రైతులు తమ మిత్రులుగా భావిస్తారు. మానవులకు,పెంపుడు జంతువులకు వీటి వల్ల ఏ విధమైన హాని కలగదు. పైగా పంటలకు మేలు చేస్తాయి.ఇవి చెట్లను, పంటలను ఆశించే కొన్ని రకాల హానికర కీటకాల పైన, వాటి గుడ్లపైన పరాన్న జీవులుగా లేక వాటి భక్షకులుగా మారుతాయి. అందువలన వీటిని రైతు నేస్తాలుగా జీవసంబంధ నియంత్రకాలుగా పరిగణిస్తారు.కొన్ని ప్రాంతాల్లో ఆరుద్ర పురుగులను సాంప్రదాయ వైద్యంలోనూ ఉపయోగిస్తారు.వీటిని కొందరు సేకరించి విక్రయించుకుంటారని వినికిడి. అయితే ఇప్పుడు వీటి మనుగడే ప్రశ్నార్థకంగా మారింది.పరిశోధకుల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న శీతోష్ణస్థితి మార్పులు, కాలుష్యం వ్యవసాయంలో కీటక నాశనలు కోసం పవర్ఫుల్ పెస్టిసైడ్స్ వాడడం, బలహీనమైన రుతుపవనాల మూలంగా ఆరుద్ర పురుగులు కనుమరుగవుతున్నాయి.

### పరిరక్షణకు రైతుల తోడ్పాటు అవసరం:



**షేక్ యాస్మిన్, ఎంఎవో, నెల్లికుదురు.**

ఆరుద్ర పురుగుల మనుగడను పరిరక్షించేందుకు రైతులు తమ వంతుగా తోడ్పాటు అందించాలి. పంటల్లో క్రిమికీటకాల నివారణకు విస్తృతంగా వాడుతున్న పురుగు మందులను,గుళికల వాడకం తగ్గించుకోవాలి.రసాయనాల స్థానంలో సహజ పద్ధతులను ఉపయోగించి తెగుళ్లను నివారించాలి. వర్మీ కంపోస్ట్,పచ్చిరొట్టు వాడాలి. దీంతో భూసారం పెరిగి భూ సమతుల్యత వృద్ధి చెందుతుంది. అప్పుడే కర్షక నేస్తాలైన ఆరుద్ర పురుగులను ముప్పు బారి నుంచి కాపాడుకోవచ్చు.

### సేంద్రియ సాగుతో పునరుద్ధరణ:



**మహేందర్, ఎంఎవో, ఇనుగుర్తి.**

సేంద్రియ సాగు చేపట్టి భూములలో భూసారాన్ని పెంచినట్లయితే రైతుల పంటలకు మేలు చేసే ఆరుద్ర పురుగుల వంటి క్రిమి కీటకాలు మళ్లీ పునరుద్ధరణ జరిగే అవకాశం ఉంది. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించటానికి రైతాంగంతో పాటు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా రైతులు ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వాడకాన్ని తగ్గించుకోవాలి.చెరువు మట్టి, పెంట మట్టి వాడాలి. దీంతో కనుమరుగవుతున్న ఆరుద్ర పురుగులను పరిరక్షించుకోవచ్చు.

**(జర్నలిస్టు పంజాల వాసుదేవ)**

## జులై 9న జరిగే సమ్మె జయప్రదం కోసం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.

**- సమ్మెలో సకల వర్గాల జనులు పాల్గొనాలి.**

**-వ్యకాస నాయకులు జలాల పెంటయ్య.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 05**

కార్మిక,రైతు,కూలీ వ్యతిరేక విధానాల అవలంబించే మోడీ ప్రభుత్వ మెడలు వంచేందుకే జూలై 9న దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో సకలజనులు పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య,సిఐటియు మండల కన్వీనర్ గొరిగెసోములు పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక రామన్నపేటలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ దేశంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్లకు,కొమ్ముగాస్తున్నది.

ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్తూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ దేశంలో పేదలు పెరిగేలా వ్యవహరిస్తున్నది. పెరుగుతున్న నిత్యావసర ధరల మూలంగా సామాన్య ప్రజలు జీవించే పరిస్థితి లేదు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదలకు ఉపాధిని దూరం చేస్తున్నది. కార్మిక రైతు కూలీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే సమ్మెలో అందరూ పాల్గొనాలని,పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వన ఉపేందర్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు కల్లూరి నగేష్,గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భావండ్లపల్లి బాలరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, డివైఎఫ్ఐ నాయకుడు గుండాల నరేష్, మునికుంట్ల లెనిన్, శానకొండ రామచంద్రం,వృత్తిదారుల సంఘం నాయకులు వేముల మల్లేశం, జనపాల లక్ష్మణ్, దేవరపల్లి బిక్షం రెడ్డి, నాయకులు రాసాల రమేష్ బుడ్డ ప్రసాద్ నాగరాజు, నాగు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన మండల లీగల్ సెల్ సమావేశం

**- హాజరైన లీగల్ సెల్ సభ్యులు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 05**

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం, రామన్నపేట మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన కమిటీ లీగల్ సెల్ సభ్యులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ, విద్య సంస్థలు, ఆశ్రమాలు, టెక్ కేర్ సెంటర్ లలో ఆకస్మికంగా సందర్శనలు ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఈ సందర్శనలో సమస్యలు గుర్తించి, వాటికి పరిష్కార దిశగా రిపోర్టులు తయారు చేయాలన్నారు. ప్రతి నెల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య, కె.కల్పన, కొక సబిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలి

**పెండింగ్ పెన్షన్లు, కార్పొరేషన్ బలోపేతం కోసం తహసీల్దార్లకు వినతి పత్రాలు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 05**

స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం కల్పించాలి.ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్. రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి నీతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో సుమారు 43.02 లక్షల మంది వికలాంగులు జీవిస్తున్నారు. వీరిలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. పెన్షన్లు మంజూరు కాకపోవడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఇప్పటికే అలాంటి చట్టాలు అమల్లో ఉన్నాయని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే చట్టం చేసి వికలాంగుల రాజకీయ హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి రామన్నపేట మండల కార్యదర్శి గిరికల లింగస్వామి మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ మండల సహాయ కార్యదర్శి పున్న శ్రీధర్, జినుక లావణ్య, మోటి రాజు తదితరు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు సంఘటితం కావాలి



**సూర్యాపేట వెలుతురు జూలై 05:**

## ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే ప్రభుత్వం భర్తీ చేయాలి

## బడుగు, బలహీనవర్గాల నాయకత్వంలో ప్రభుత్వాలు రావాలి

## సూర్యాపేట నిరుద్యోగ విద్యార్థి మహాసభలో విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు

నిరుద్యోగులు సంఘటితమై శాంతియుతమైన పోరాటం ద్వారానే నిరుద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు, విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపకులు, తెలంగాణ ఉద్యమకారులు, డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, అశోక అకాడమీ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పాలకూరి అశోక్ అన్నారు. రెండు లక్షల ఉద్యోగాల సాధనకై అనుములపురి జనార్ధన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో శనివారం ఏర్పాటుచేసిన నిరుద్యోగ విద్యార్థి మహాసభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగులు సంఘటితం కావాలి తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య తాండవిస్తుందని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైందని, గతంలో తెలంగాణ మహాసభ ఇక్కడి నుంచే ప్రారంభమైందని, బండి యాదగిరి లాంటి వాళ్ళు ఈ ప్రాంతం వారేనని గుర్తు చేశారు. నిరుద్యోగ విద్యార్థి మహాసభ ఇక్కడి నుంచే నాంది పలకటం హర్ష నీయమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటుపరంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు నిరుద్యోగులకు కల్పించి ఉద్యోగ కల్పనకు స్కిల్ డెవలప్మెంట్ కొరకు ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే రిటైర్మెంట్ కాల పరిమితిని 61 నుంచి 57 సంవత్సరాలకు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక విలవిలాడుతున్నారని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపే అన్ని ఖాళీలను భర్తీ చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల ప్రభుత్వాలు వచ్చినప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని మండల్ కమిషన్ ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు కాకుండా కేవలం 22 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని, మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపకులు సంజీవ్ నాయక్, ఓయూ జేఏసీ నాయకులు డా. అవ్వారు వేణు కుమార్, చామకూరి రాజు, జి,వి, గౌడ్, ఇంద్ర నాయక్, అర్జున్, దామోదర్ రెడ్డి, నరసింహ నాయక్,ఎల్, నాగేశ్వరరావు నాయక్,భద్రు,తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్లుగా పేదల వైపే ఎమ్మార్పీఎస్ పోరాటం..

**- 7న గ్రామ గ్రామాన జెండా ఎగురవేయాలి.**

**- ఎంఆర్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివ.**



**నెల్లికుదురు, జులై 5,వెలుతురు:**

పాలకులు విస్మరించినా,ప్రతిపక్ష పార్టీలు పట్టించుకోని పేదలు, బడుగు,బలహీన వర్గాల పక్షాన పోరాడి పాలకుల మెడలు వంచి అనేక సంక్షేమ పథకాలను ఫలితాల రూపంలో ప్రజలకు ఎమ్మార్పీఎస్ అందించిందని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ అన్నారు. మానుకోట జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ముఖ్య నాయకుల సమావేశం సమితి మండల అధ్యక్షులు తూళ్ళ వెంకన్న అధ్యక్షతన శనివారం జరిగింది. దీనికి శివ తో పాటు జిల్లా ఇన్చార్జి బుక్కవరం మహేష్ హాజరై మాట్లాడుతూ.. ఆరోగ్య శ్రీ,వికలాంగులు, వృద్ధులు,వితంతువుల పెన్షన్లు, ఆకలి కేకల పోరాటంతో రేషన్ కోట బియ్యం పెంపుపైన, ఫాస్ట్ ట్రాక్కోర్టులైన ఇలా ప్రతి వర్గం పక్షాన నిలబడి సమాజం పట్ల తన బాధ్యతను నిర్వర్తించిందని గుర్తు చేశారు.78 యేండ్ల స్వతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ దే అన్నారు. జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైన ఎమ్మార్పీఎస్ జెండా గ్రామ గ్రామాన ఎగురవేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పోలేపక ఎల్లయ్య ఎఎస్పీ అధ్యక్షులు, హరీష్,మంద రమేష్, పిడపక రవి,కదారి ఐలన్న, అశోక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

**- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు.**

**- రామన్నపేట నూతన పట్టణ కమిటీ ఎన్నిక.**




**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 05**

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరచూపాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట పట్టణ ఏడవ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆకాశాన్నంటే అద్దాల మేడలు నిర్మాణం చేసే కార్మికుల జీవితాలు దుర్భరంగా,మారుతున్నాయని కనీస ఆరోగ్య భద్రత లేకుండా పోయిందని అన్నారు. సంక్షేమ బోర్డులో ఏళ్ళ తరబడి పెండింగ్లో ఉన్న ఫైళ్లు పూర్తికావడం లేదని, లేబర్ కార్యాలయాల చుట్టూ తిరిగి చెప్పులు అరుగుతున్నాయి. తప్ప రావాల్సిన పరిహారాలు అందడం లేదని, వాపోయారు. భవన నిర్మాణ కార్మికులకు కేటాయించిన బడ్జెట్ ఇతర ప్రభుత్వ పథకాలకు దారి మళ్ళించడం సరికాదని, అన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ జూలై 9న జరిగే కార్మిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం,సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య పాల్గొనగా అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట పట్టణ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా రాసాల రమేష్,కార్యదర్శిగా బుడ్డ ప్రసాద్. గౌరవ అధ్యక్షుడిగా తన్నీరు కృష్ణారావు,ఉపాధ్యక్షులుగా గొరిగే మల్లేష్,తరిగొప్పుల వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శిగా బుడ్డ శ్రీకాంత్,అంకమరాజు, కోశాధికారిగా కొల్లూరి నాగరాజు, సభ్యులుగా కార్తీక్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

**- సిపిఐ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లేష్**




**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూన్ 5:**

మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఏఐటీయూసీ అమ్రాబాద్ మండల సమితి ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండల ఎంఈఓ కార్యాలయంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లేష్ సిపిఐ పార్టీ అచ్చంపేట నియోజకవర్గం కార్యదర్శి పెరుముల గోపాల్ నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రం ఎంఆర్సి కార్యాలయం లో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కార్మికుల హక్కులను కాపాడాలని కార్మికులకు కనీస వేతనాలు కార్మిక చట్టాలను అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ప్రైవేటీకరణను నియంత్రించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని ప్రభుత్వ పరంగా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలమ్మ, సాయిలమ్మ,మణెమ్మలు, శివ నాయక్, భగత్ సింగ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనుల తవ్వకాలలో బయటపడ్డ ఈదమ్మ తల్లి విగ్రహము

**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూన్ 5:**



నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సమీపాన చివర ప్రధాన రోడ్డు పై పూర్వీకులు తెలిపిన ప్రకారంగా ఈదమ్మ తల్లి దేవాలయం ఉండేదని అప్పుడప్పుడు గుర్తు చేసేవారు చెప్పినట్టుగా ఈదమ్మ దేవాలయం వద్ద పంచాయతీరాజ్ శాఖ అధికారులు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఈదమ్మ తల్లి విగ్రహము బయటపడడం జరిగింది గ్రామస్తులు హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అభిషేకము చేసి ప్రస్తుతానికి అక్కడే తాత్కాలికంగా స్థలం ఏర్పాటు చేయడం జరిగింది రోడ్డు విస్తరణ పనులు అవ్వగానే అక్కడే దేవాలయ నిర్మాణాన్ని చేపట్టాలని రోడ్డు విస్తరణ అధికారులను అమ్రాబాద్ గ్రామ పెద్దలు ప్రజలు గ్రామస్తులు కోరారు.

### అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల

# బాధ్యతగా వ్యవహరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 05**

ప్రభుత్వ శాఖల అధికారులు ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా కార్యాలయాల రిజిస్టర్లు, రికార్డులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హాజరు పట్టికలు, ఆయా కార్యాలయాల పరిధిలో కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు పనిచేస్తాయని, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజలకు చేరువలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు, ఇబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఈ.వి.ఎం.ల భద్రత దిశగా పటిష్టమైన బందోబస్తు చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 05**

జిల్లాలోని నస్పూర్ లో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ఈ.వి.ఎం. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యల ను ఎన్నికల విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, సి. సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

## ఈ నెల 12వ తేదీన చెట్ల తొలగింపుకు వేలం పాట

**- రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 05**

హైదరాబాద్ – కరీంనగర్ – దాందా రోడ్డు 251/9 నుండి 255/7 కి. మీ. (మంచిర్యాల ఐ. బి. నుండి శ్రీనివాస గార్డెన్) వరకు రోడ్డు వెడల్పులో భాగంగా ఇరువైపులా గల 63 చెట్లను తొలగించేందుకు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 12వ తేదీ సాయంత్రం 4 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రెండవ అంతస్తులోని రూమ్ నం.26లోని రహదారులు భవనాల శాఖ కార్యాలయంలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

## పీ డీ ఎస్ యూ విద్యార్థి సంఘం పేరుతో అనేక అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి...




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 05**

మంచిర్యాల జిల్లా లక్షట్ పేట మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో PDSU విద్యార్థి సంఘానికి ప్రభంజనం అనే వ్యక్తికి సంబంధం లేదనీ PDSU రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట, జన్నారం మండల కేంద్రంలోని మా PDSU విద్యార్థి సంఘానికి సంబంధం లేని వ్యక్తి ప్రభంజనం PDSU విద్యార్థి సంఘం పేరు చెబుతూ లక్షెట్టిపేట, జన్నారంలో ఉన్నటువంటి బాలికలు, బాలుర హాస్టల్లో సమయం కాని సమయంలో తిరుగుతూ అనేక సమస్యలను సృష్టిస్తున్నారని. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో PDSU సంఘం పేరు చెప్పుకుంటూ అనేక విద్యాసంస్థలని డబ్బులు కావాలని బెదిరిస్తున్నారు. మా సంఘానికి సంబంధం లేని ఈ ప్రభంజనం వ్యక్తిపై లక్షణపేట పోలీస్ స్టేషన్ లో కొంతమంది వార్డెన్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాచ్మెన్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రభంజనంపై మా PDSU విద్యార్థి సంఘం జిల్లా కమిటీ తరపున లక్షణపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. PDSU పేరు చెప్పుకుంటూ అనేక అక్రమాలకు పాల్పడుతున్న ఈ ప్రభంజనంపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం PDSU కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో PDSU మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, జిల్లా ఉపాధ్యక్షులు పి సికిందర్, జిల్లా నాయకులు కే. మనోహర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పర్యటన

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 05**

మంచిర్యాల జిల్లాలో ఆదివారం రోజున కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వర్యులు డా. జి. వివేక్ వెంకటస్వామి షెడ్యూల్ వివరాలు

1)ఉ:10.గం.కోటపల్లి లోని పౌరసరఫరా గోదాంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయనున్నారు

2)ఉ:11.గం.కోటపల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ROR వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేయనున్నారు

3)మ:12.గం.చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూర్ మున్సిపాలిటీ లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయనున్నారు

4)మ:12.30.చెన్నూర్ లోని బస్టాండ్ లో మంత్రి సహకారంతో 5 నూతన బస్సులను ప్రారంభోత్సవం చేయనున్నారు

5)సా:4.గం. గోదావరిఖని లోని RK గార్డెన్లో సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొంటారు



# దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

### సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకుల విజ్ఞప్తి.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 05**



ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను, విజయవంతం చేయాలని, కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు, శనివారం విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక శాంతి ఖని , లాంగ్ వాల్ ప్రాజెక్టు మైన్ పై, సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ద్వార సమావేశం నిర్వహించి, నాలుగు లేబర్ కోడ్ లపై ఐఎఫ్ టి యు, జాతీయ కమిటీ ప్రచురించిన బుక్ లెట్, ను కార్మికుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్ ల పై కార్మికులకు అవగాహన కల్పించామని వాటి వలన కార్మికులకు జరిగే నష్టాల్ని వివరించామని తెలిపారు. లేబర్ కోడ్ల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, సమాన పనికి సమాన వేతనాల కై, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, డిమాండ్ చేశారు. మోడీప్రభుత్వంకార్మికులప్రయోజనాలకుతోడ్పడుతున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు కోడ్లను తీసుకువచ్చి గతంలోవలే కొనసాగించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు, కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి, కట్టు బానిసలుగా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను నిలిపి వేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం వేతనం 26 వేలు చెల్లించాలని తదితర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలను అమలు చేయాలని తదితర 17 డిమాండ్ల తో జులై 9న సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు. అన్ని విభాగాల కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, పరిశ్రమలను పరిరక్షిస్తామని, కార్మిక వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక హామీలన్నీ అమలు చేయకపోగా, కోట్లాది ఉద్యోగులను తొలగించారన్నారు. ప్రజల సొమ్ముతో ఏర్పాటు అయిన రైల్వే ,ఇన్సూరెన్స్, పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కారుచౌకగా అంబానీ, ఆదానీలకు అమ్మి వేస్తున్నారన్నారు. ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించిన కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానములో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. దేశంలో 80% శాతం ఉన్న కార్మిక వర్గాన్ని పారిశ్రామిక వేతలకు, కార్పొరేట్ సంస్థల వద్ద కట్టు బానిసలుగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు. నాలుగు లేబర్ కోడుల రద్దు, దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ ,ఉద్యోగ భద్రత అనుసరిస్తున్న మోడీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో బొగ్గు గని కార్మికులు, కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేఖర్, చాంద్ పాషా, టి. మణి రామ్ సింగ్, నీరటి రాజన్న, ఎస్ జి కె ఎస్, అంబాల.మహేందర్, టి యు సి ఐ జిల్లా కన్వీనర్ గోగర్ల శంకర్, మేకల రాజన్న హెచ్ఎంఎస్ నాయకులు, మేకల రాజన్న , హెచ్ఎంఎస్, నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9 న తలపెట్టిన సమ్మెకు, సింగరేణి కార్మి కులు దూరంగా ఉండాలి.

**- కార్మికులకు, సంస్థకు తీరని నష్టం.**

**- మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్.**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 05**



కార్మిక సంఘాలు ఈనెల 9న తలపెట్టిన ఒక్కరోజు సమ్మెకు సింగరేణి కార్మికులు దూరంగా ఉండాలని, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి, దేవేందర్ అన్నారు. శనివారం పత్రికలకు ప్రకటన విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ,ప్రతి సింగరేణి ఉద్యోగి, విధులకు హాజరుకావాలని, లక్ష్యసాధనలో సహకరించాలని అన్నారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ, సింగరేణి కార్మికులు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చాయనీ, ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావని, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉండగా, కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా? ఆలోచించాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని, జులై, ఆగష్టు నెలల్లో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందన్న విషయం అందరికీ తెలిసిందేనని, ఇలాంటి పరిస్థితుల్లో లక్ష్యసాధనకు ప్రతీ రోజు సాధించే ఉత్పత్తి ఎంతో అవసరమని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాధిస్తూ సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒక్కరోజు సమ్మె చేస్తే.... ఒక్కరోజు సమ్మె చేస్తే కంపెనీకి కలిగే ఉత్పత్తి నష్టం రూ.76 కోట్లని, కార్మికులు కోల్పోయే వేతనాలు సుమారు రూ.13.07 కోట్లని, ఒక్క రోజు ఉత్పత్తి నష్టం – 1.92 లక్షల టన్ను లని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు జులై 1వ తేదీ వరకు 16.26 మిలియన్ టన్నుల బొగ్గు లక్ష్యానికి గాను, 16,10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించామనీ, మిగిలిన 1.64 లక్షల టన్నుల లక్ష్య సాధనకై ప్రతిరోజు శ్రమించాల్సి ఉందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులకు గాను, జులై 1వ తేదీ వరకు 22.4% మాత్రమే ఉత్పత్తి సాధించామనీ, కావున జులై 9వ తేదీన తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి, విధులు నిర్వహించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# మొదటి త్రైమాసికంలో నూరు శాతం బొగ్గు రవాణా

### వీడియో కాన్ఫరెన్స్ లో సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హర్షం

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 05**



మందమర్రి సింగరేణి ఏరియా జీఎం దేవేందర్ తోసీఎండీ ఎన్. బలరామ్ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ.... జులై లో రోజుకు 1.8 లక్షల టన్నుల ఉత్పత్తి, 2.15 లక్షల టన్నుల రవాణా సాధించాలి ఈ నెలలో కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ కు భూమి పూజ వర్షా కాలపు జాగ్రత్తలతో ఓసీ గనుల నుండి నిరాటంకంగా బొగ్గు ఉత్పత్తి సాగించాలి భూగర్భ గనులలో ఉత్పత్తిని గణనీయంగా పెంచాలి ఏరియా జీఎం లకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బొగ్గు రవాణాలో 100 శాతం, బొగ్గు ఉత్పత్తిలో 99 శాతం లక్ష్యాలను సాధించడం పై సీఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటించారు. ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు బొగ్గు రవాణా లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 103 శాతం తో కంపెనీ 166 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. అలాగే బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 99 శాతం తో కంపెనీ 159.9 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి సాధించింది. శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ నుంచి సంస్థ సీఎండీ .ఎన్.బలరామ్ సంస్థ డైరెక్టర్లతో, అన్ని ఏరియాల్లోని జీఎంలతో త్రైమాసిక ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కూడా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి కుంటు పడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జులై నెలకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కోసం రోజుకు 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ ఏరియా ప్రగతిపై సంబంధిత ఏరియా జీఎంతో సమీక్షించారు. ఉత్పత్తికి అవరోధంగా ఉన్న అంశాల పైన ఆయన అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. కాగా కొత్తగూడెంలో అన్ని అనుమతులు మంజూరైన వీకే ఓపెన్ కాస్ట్ గని భూమి పూజ కార్యక్రమాన్ని ఈ నెలాఖరులో నిర్వహించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇల్లందు జేకే కోల్ మైన్, గోలేటి కోల్ మైన్ కు సంబంధించిన పర్యావరణ, అటవీ శాఖ అనుమతులకు సంబంధించి ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు తీసుకుంటున్న చర్యలపై నిశితంగా చర్చించారు. వినియోగదారులకు ఇస్తామన్న గ్రేడ్ బొగ్గును సరఫరా చేయడానికి ప్రతీ ఏరియాలో సిహెచ్ పి లలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే రక్షణకు సంబంధించి ప్రతీ గనిలో రక్షణ ఆడిట్లను నిర్వహించాలని, రక్షణ లోపాలు లేకుండా సవరించాలని ఆయన సేఫ్టీ విభాగం వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ లో ప్రారంభమైన బొగ్గు ఉత్పత్తి పై కూడా ఆయన సమీక్షించారు. అక్కడ ఉత్పత్తి అవుతున్న బొగ్గును సమీపంలోని చండిపడా రైల్వే సైడింగ్ కు రవాణా చేయడానికి తగు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు ఈ అండ్ ఏం, ఎల్.వి సూర్యనారాయణ ఆపరేషన్స్ , శ్రీ కె. వెంకటేశ్వర్లు ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ , శ్రీ గౌతమ్ పొట్రు(పా), ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, అడ్వైజర్ (ఫారెస్ట్రీ) మోహన్ పరిగెన్, జీఎం (సి పి పి) శ్రీ ఏ.మనోహర్, కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.



## ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతం పోస్టర్ ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి బండి సంజయ్...

**కరీంనగర్ వెలుతురు జూలై 05:**

సినీ గేయ రచయిత గుండేటి రమేష్ రచన, గానం, దర్శకత్వం లో రూపుదిద్దుకోనున్న "ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతం పోస్టర్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం రోజున కరీంనగర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకులు గుండేటి రమేష్ మాట్లాడుతూ ఈనెల 19 నుండి ఉమ్మడి కరీంనగర్ వైభవ షూటింగ్ ప్రారంభమవుతుందని, ఆగస్టు 2న గుండేటి మ్యూజిక్, మూవీస్ ద్వారా ఆల్బమ్ రిలీజ్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మాజీ కార్పొరేటర్ బండరమణ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వారాహి గుప్త ఉత్సవాలు



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 05 :**
నారాయణఖేడ్ పట్టణంలోని మనూరు క్రాస్ రోడ్డు వద్ద గల శ్రీ చక్ర లలిత త్రిపుర సుందరి దేవి ఆలయంలో గత వారం రోజులుగా వారాహి గుప్త నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఆలయ నిర్వాహకులు శ్రీపంతులు ఆధ్వర్యంలో భాగంగా హెూమం,సామూహిక కుంకుమార్చన,లలితా సహస్రనామావళి, కార్యక్రమాలు కొనసాగించగా భక్తులకు అమ్మవారు శాకంబరీ మాత అలంకరణలో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు.

## చికిత్స పొందుతూ మహేష్ కన్నుమూత..




**నెల్లికుదురు, జులై 5, వెలుతురు:**
కారు బైకును ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన మహేష్ చికిత్స పొందుతూ కన్నుమూశాడు.ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం నర్సింహుల గూడెంకు చెందిన అంబటి మహేష్(39) ఈనెల 28న తన సొంత పనిపై బైక్ పై తొర్రూర్ కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో మునిగల వీడు సబ్ స్టేషన్ సమీపంలో అతివేగంగా, అజాగ్రత్తగా ఎదురుగా వస్తున్న కారు మహేష్ బైక్ ను ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్ర రక్త గాయాలు కాగా మా నుకోటలోని ఓ ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుంచి ఖమ్మం, అటు నుంచి హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో శనివారం కన్నుమూశాడు. ఈ మేరకు మృతుని సోదరుడు అంబటి ఉమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను వినియోగించుకోవాలి...



**తూప్రాన్, జూలై 05 వెలుతురు న్యూస్ :-**
రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అంతర్జాతీయ మానవహక్కుల ఫెడరేషన్ ప్రధాన అధ్యక్షుడు కొంగరి అనిల్ కుమార్ అన్నారు. తూప్రాన్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో శనివారం మానవహక్కుల సంఘ సభ్యులతో జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో సతీశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐహెచ్ఆర్ఎఫ్ ప్రధాన అధ్యక్షుడు కొంగరి అనిల్కుమార్ మాట్లాడుతూ... పీడిత, బానిసత్వం నుండి ప్రజలకు విముక్తి కల్పించేందుకు ఐహెచ్ఎర్ఎఫ్ ఎల్లవేళలా నిస్వార్థంగా పని చేస్తుందన్నారు. ముగ్గురితో మొదలైన ఐహెచ్ఎర్ఎఫ్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 8 దేశాల్లో, దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 18 వేలకు పైగా సభ్యులతో నేడు కొలువుదీరిందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది నిరుపేదలకు వివిధ రకాలుగా సేవలను అందించడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుపుతున్నా ఇప్పటికి అనేక గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తమకు హక్కులను వినియోగించుకోవడం లేదన్నారు. మానవహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్య పర్చడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐహెచ్ఎర్ఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కళావతి, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల అధ్యక్షుడు ఐలయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ నర్సింలు, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత



**తూప్రాన్, జూలై 05 వెలుతురు న్యూస్ :-**
ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తూప్రాన్ పల్లవి మోడల్ స్కూల్ చైర్మన్ డాక్టర్ పీవీ రమణ అన్నారు. శనివారం పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. మనం ఇప్పుడు నాటే ప్రతి మొక్క భవిష్యత్ తరాలకు వృక్ష సంపదను అందించే వారమవుతామన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సందీప్, అశోక్, ప్రిన్సిపల్ సుష్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాచగిరి లక్ష్మీనృసింహ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

- గత సీఎం చేయనిది ఇప్పుడు చేసి చూపిస్తా
- రెండవ యాదాద్రిగా పూర్వ వైభవం తీసుకవస్తా
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చిరువతోనే నేను చైర్మన్ ను అయ్యా
- దేవుని దయతో సేవ చేసే భాగ్యం కల్గింది
- నాచారం దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త


నాచారం దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త

**తూప్రాన్, జులై, 05 వెలుతురు:**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గ వర్గల్ మండల పరిధిలోని నాచారం గుట్ట శ్రీశ్రీశ్రీ నాచగిరి లక్ష్మీనృసింహ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి గత సీఎం చేయనిది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో తన హయాంలో నర్సారెడ్డి గారి చిరువతో రెండవ యాదాద్రిగా పూర్వ వైభవం తీసుకవచ్చి అభివృద్ధి చేసి చూపిస్తా అని నాచగిరి దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త అన్నారు. శనివారం నాచారం దేవస్థానం లో ఏర్పాటు చేసిన నూతన పాలక వర్గ అభినందన సభలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చిరువతోనే నేను చైర్మన్ ను అయ్యా నని వారి దయతో లక్ష్మీ నరసింహ స్వామికి సేవ చేసే భాగ్యం కల్గిందని నాచారం దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త తెలిపారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రతతో పాటు భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించి రెండవ యాదాద్రి గా పూర్వ వైభవం తీసుకవస్తామని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ గతంలో లా గాకుండా చైర్మన్ తో పాటు పాలక వర్గ సభ్యులను లక్ష్మీ నరసింహ స్వామికి సేవచేసే అసలైన నిఖార్సైన కాంగ్రెస్ నాయకులకే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఒక పాలక మండలి సభ్యులు వారివారి వ్యక్తిగత శ్రద్ధ చూపి దాతలను మోటివేట్ చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తాను మార్కెట్ కమిటీ పాలక మండలి ఏర్పాటుకు డబ్బులు తీసుకున్నట్లు కొందరు బేవార్స్ గాళ్ళు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని అలాంటి వారికి ఈ వేదిక నుంచి సవాల్ విసురుతున్న నిరూపిస్తే దేనికైనా సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. అనంతరం మాజీ ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ సమితి చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా, డిసిసి అధ్యక్షుడిగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి 70 ఎకరాల స్థల సేకరణ చేసి ధర్మ సత్రాల్ నిర్మాణం పూర్తి చేసి భక్తులకు అంకితం చేశామన్నారు. తమ కుటుంబ ఇంటి దైవం లక్ష్మీ నరసింహ స్వామి అని అన్నారు. అనంతరం హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ భూమి రెడ్డి మాట్లాడుతూ నాచారం లో తిష్ఠ వేసిన సమస్యలు పరిష్కారం కోసం నూతన పాలక మండలి చైర్మన్, సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంక్షా రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ కూచారం లక్ష్మీ నర్సింలు గౌడ్, తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ మామిండ్ల కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి, సిబ్బంది, తూప్రాన్ లయన్స్ క్లబ్ నాయకులు లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, లయన్ నేతి సాగర్ గుప్త, లయన్ పుట్ట వెంకటేష్ డెకరేషన్, కాంగ్రెస్ నాయకులు షరీఫ్ భాయ్, ఆసును భాయ్, రాముని గారి చిన్న నాగరాజు గౌడ్, ఉమర్ భాయ్, కౌన్సిలర్ లు జిన్నా భగవాన్ రెడ్డి, నర్సంపల్లి జింక మల్లేష్, తూప్రాన్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కోవూరు శ్రీనివాస్ గుప్త, మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు బుక్క అశోక్ గుప్త, తూప్రాన్ ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హిందువులారా ఏకం కండి

- సంఘటిత శక్తిగా మారితేనే హిందువులకు రక్ష
- పెహల్గాం ఘటన తరువాత హిందువుల ఆలోచనల్లో మార్పు వచ్చింది
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...
- కరీంనగర్ లో జగన్నాథ్ రథయాత్రలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులందుకున్న సంజయ్





**కరీంనగర్ వెలుతురు జూలై 05:**
పెహల్గాం ఘటన తరువాత హిందువుల ఆలోచనల్లో మార్పు వచ్చిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. హిందువులంతా ఏకమై ఓటు బ్యాంకుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. సంఘటిత శక్తిగా మారితేనే హిందువులకు రక్ష అని పేర్కొన్నారు. శనివారం రోజున సాయంత్రం కరీంనగర్ లో కొనసాగుతున్న జగన్నాథ రథయాత్రలో భాగంగా టవర్ సర్కిల్ వద్దకు విచ్చేసిన బండి సంజయ్ మాజీ మేయర్ సునీల్ రావు,




మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు బసవ లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి జగన్నాథ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు బండి సంజయ్ కు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే..... కరీంనగర్ లో శ్రీ జగన్నాథ్ రథయాత్రలో అద్భుతంగా కొనసాగుతోంది. వేలాది మంది హిందువులంతా పాల్గొంటున్నారు. ఈ రథయాత్రలో పాల్గొంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని నమ్మకముంది. కరీంనగర్ లో ఇది 4వ యాత్ర. ప్రతి జిల్లాలో యాత్రను కొనసాగించడం ఆనవాయితీగా మారింది. కరీంనగర్ లో జగన్నాథ్ ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించినం. నిర్వాహకులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం. భజనలతో, కీర్తనలతో భక్తి హెూరు కొనసాగుతోంది. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ పాల్గొంటున్నారు. హిందూ సమాజమంతా ఐక్యంగా ఉండాలి. పెహల్గాంలో ఏం జరిగిందో తెలుసు? పేరు, మతం అడిగి హిందువులను ఏ విధంగా హతమార్చారో మనమంతా చూసినం. ఆ ఘటన తరువాత నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ తరువాత హిందువులంతా సంఘటితమయ్యారు. హిందువులంతా ఓటు బ్యాంకు మారాలి. ఏ కష్టమొచ్చినా నష్టమొచ్చినా మన సమజం మనది. అందరం కలిసికట్టుగా ఉండాలనే ఆలోచన వచ్చింది. సర్వేజన సుఖినోభవంతు అని కోరుకునే హిందువులపై దాడులు జరుగుతుంటే హిందూ సమాజంలో చైతన్యం వచ్చింది. ఈ రోజు కరీంనగర్ జగన్నాథ్ రథయాత్రకు అశేషంగా తరలివచ్చిన జనమే ఇందుకు నిదర్శనం. రాబోయే రోజుల్లోనూ హిందువులంతా సంఘటిత శక్తిగా ఉండాలి. అందరికీ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా.

# హుస్నాబాద్ పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**సిద్దిపేట జిల్లా వెలుతురు జూలై 05:**
హుస్నాబాద్ నియోజకవర్గం లో పర్యటించిన మంత్రి



పొన్నం ప్రభాకర్ . పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ . పందిల్ల జాతీయ రహదారి పై నిర్మిస్తున్న బ్రిడ్జి ను పరిశీలించారు.. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో బ్రిడ్జి నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.. గత సంవత్సరం వర్షాకాలంలో తలెత్తిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.. హుస్నాబాద్ మల్లె చెట్టు చౌరస్తా మున్సిపల్ కాంప్లెక్స్ ముందు ప్రజలతో కలిసి చాయ్ తాగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువుని సందర్శించారు.. అక్కడున్న అధికారులు, కాంట్రాక్టర్ల తో మాట్లాడుతు చెరువు అభివృద్ధి పనుల వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.. హుస్నాబాద్ నుండి రామవరం రోడ్డు పరిశీలించారు.. హుస్నాబాద్ నుండి రామవరంకు రోడ్డు అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు..



## విశాకలో కొకైన్ కలకలం

**విశాఖపట్టణం,జూలై5( వెలుతురు):**
విశాఖ నగరంలో డ్రగ్స్ కలకలం రేపాయి. 25 గ్రాముల కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.10 లక్షలు నుంచి రూ.15 లక్షలు ఉంటుందని అంచనా. దీని విక్రయానికి పాల్పడుతున్న దక్షిణాఫ్రికాకు చెందిన థామస్, విశాఖకు చెందిన అక్షయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.3.6 లక్షల నగదు, కారు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా పరీక్షలు వాయిదా

**హైదరాబాద్,జూలై5( వెలుతురు):**
ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా ఇన్ బయో ఇన్ఫర్మేటిక్స్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఓయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల ఏడవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- గతంలో ప్రకటించినప్పటికీ, వివిధ కారణాల రీత్యా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు- చెప్పారు. ఈ పరీక్షలను తిరిగి ఈ నెల 23వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- ప్రకటించారు. పరీక్ష కేంద్రం, సమయంలో మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ ÷ఔ.÷ఎపశశ.శ-. లో చూసుకోవాలని సూచించారు.

## మునగ సాగుతో రైతు ఆర్థిక బాసట

**- ఉపాధి హామీలో పంట సాగుకు సహాయం**

**- రెండు వరుసల్లో మునగ పంట పెంపకానికి శ్రీకారం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ, జూలై5( వెలుతురు):**
ప్రస్తుత పరిస్థితుల్లో మునగ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఉపాధి హామీ పథకం సహాయంతో మునగసాగు చేపట్టి, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ లక్ష్మిీశ శనివారం నందిగామ మండలం, సోమవారం గ్రామంలో ఓ రైతు పొలంలో మునగ విత్తనాలు నాటి రెండు వరుసల్లో మునగ పంట పెంపకం పద్ధతికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మిీశ మాట్లాడుతూ మునగ సాగును ప్రధాన పంటగా లేదా పొలం గట్ల వెంబడి చుట్టూ అంతర పంటగా చేపట్టవచ్చని తెలిపారు. ప్రత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయలు పండించే రైతులు వారి పొలం చుట్టూ రెండు వరుసల్లో ఎకరానికి 190 మొక్కలు నాటితే ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకుగాను పూర్తి ఉచితంగా రూ. 31 వేల ఆర్థిక సహాయం అందుతుంద న్నారు. ఈ మొక్కల ద్వారా దాదాపు రూ. 1,50,000 అదనపు ఆదాయం పొందొచ్చన్నారు. ఎకరంలో మునగను ప్రధాన పంటగా సాగుచేస్తే 448 మొక్కలకుగాను ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకు రూ. 94,275 ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. దీనిద్వారా ఎలాంటి పెట్టు-బడి లేకుండా రూ. 2.60 లక్షల నుంచి రూ. మూడు లక్షల వరకు ఆదాయం పొందొచ్చన్నారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో/???పాధి హామీ ఏపీవో, గ్రామ సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మిీశ సూచించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## సిగాచీలో గల్లంతైన వారి సంగతేంటీ

**హైదరాబాద్ జూలై5( వెలుతురు):**
హైదరాబాద్ శివారులోని పాశమైలారం లో జరిగిన సిగాచి పరిశ్రమ ప్రమాదంలో గల్లంతయిన వారి ఆచూకీపై స్పష్టత లేదు. వారు కాలి బూడిత అయిపోయి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చివరి నిమిషం వరికి మీ వాళ్ళ ఆచూకీ కోసం ప్రయత్నిస్తామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం తరపున మీకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెబుతున్నారు. కానీ గల్లంతయిన వారి పేర్లు అధికారికంగా ప్రకటించడానికి నిరాకరిస్తున్నారు. సిగాచీ కంపెనీ ప్రమాదంలో గల్లంతైన కార్మికుల విషయంలో సందిగ్ధత ఆ కుటుంబాలను వేదనకు గురి చేస్తోంది. 9 మంది కార్మికులు గల్లంతయినట్టుగా యాజమాన్యం, జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఐదు రోజులు గడుస్తున్నా మృతదేహాలు లభించకపోవడంతో పూర్తిగా దగ్ధమైపోయి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శిథిలాల తొలగింపు ప్రక్రియ పూర్తి కావొస్తోంది. గల్లంతైన వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని సిఎస్ నేతృత్వంలోని కమిటీ గుర్తించినట్ చెబుతున్నారు. బాధిత కుటుంబాలతో సమావేశమైన సిఎస్ రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ పరిస్థితి ఏంటని గలంతైన కార్మికుల కుటుంబ సభ్యులు నిలదీసినట్లుగా తెల్సుతోంది. చాలామంది కాలిపోయినట్టుగా గుర్తించాం, ఖచ్చితంగా అందరికీ న్యాయం చేస్తామంటూ హామీనిచ్చారు. సమావేశం నుంచి బయటకు వస్తున్న కలెక్టర్ కాళ్లపై పడ్డ బాధిత కుటుంబాలు.. కనీసం వారి వివరాలు అయినా ప్రకటించాలని కోరుతున్నారు. అయితే గల్లంతైన కార్మికులకు నష్టపరిహారంపై ఎలాంటి క్లారిటీ ని అధికారులు ఇవ్వలేదు. మృతదేహాలు లభ్యం కాకపోతే నష్ట పరిహారం ఇచ్చే అవకాశం లేనట్లేనని చెబుతున్నారు. లాకర్ రూంలో లభించిన సెల్ ఫోన్లు కాంట్రాక్టు కార్మికులవేనన్న అనుమానం వ్యక్తమవుతోంది. వారంతాతిప్పుడు కనిపించడం లేదు. కాంట్రాక్టు కార్మికులపై ఎలాంటి ప్రకటనా చేయని యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం అవుతోంది. గల్లంతైన కార్మికుల విషయంలో ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకోవాలన్న విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి. సిగాచి పరిశ్రమలో మృతి చెందిన వారికి కోటి పరిహారాన్ని కంపెనీ ప్రకటించింది. ఇవి అందాలంటే.. ఆయా కుటుంబాలకు ఖచ్చితంగా ప్రమాదంలో చనిపోయారన్న డెత్ సర్టిఫికెట్ ఉండాలి. కానీ పూర్తి స్థాయిలో కాలిపోయి.. ఆనవాళ్లు కూడా లభించని వారి కుటుంబాలకు అటు మనుషులు.. ఇటు పరిహారం కూడా లభించే అవకాశం లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. వారంతా ఆవేదనకు గురవుతున్నారు. వీరి సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. చైర్మన్ గా డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఉంటారు. డా.టి. ప్రతాప్ కుమార్, డా. సూర్య నారాయణ, డా.సంతోష్ గుగే సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దుర్ఘటనపై విచారణ చేసి బాధితులతో మాట్లాడి నెల రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికే ఈ కమిటీ ప్రమాద స్థలాన్ని పరిశఈలించింది. సిగాచి పరిశ్రమలో ప్రమాదంపై దర్యాప్తునకు నియమించిన కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ఎమెరిటస్ శాస్త్రవేత్తగా ఉన్నారు. సభ్యుడిగా ఉన్న టి. ప్రతాప్ కుమార్ ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్, సూర్యనారాయణ మాత్రం చెన్నైలోని సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో శాస్త్రవేత్తగా పని చేసి రిటైర్ అయ్యారు. సంతోష్ గుగే పుణేలోని నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీ భద్రతా అధికారి ఉన్నారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

**- ఒకేవేదికను పంచుకున్న ఠాక్రే సోదరులు**

**- దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ**

**- ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన**



**ముంబై, జూలై5( వెలుతురు):**
మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించు కున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.కాగా, రాజ్ వ్యాఖ్యలపై దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారి స్పందించారు. ఠాక్రే కజిన్లను కలిపానంటూ తనకు క్రెడిట్ ఇవ్వడంపై ఫడ్నవిస్ థాంక్స్ చెప్పారు.

# ఎపిలో నరకాసుర పాలన జరుగుతోంది

**- రోజూ ఎక్కడో ఓ చోట వైసిపి నేతల హత్యలు**

**- వల్లభనేని వంశీని పరామర్శించిన పేర్నినాని, కొడాలి నాని**



**విజయవాడ,జూలై5( వెలుతురు):**
టిడిపి నేతలు ప్రతి రోజూ వైఎస్‌ఆర్ సిపి నేతలపై హత్యలు, హత్యా యత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి పేర్నినానిఆరోపించారు. ప్రతిరోజూ ఆడపిల్లలు బలవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎపిలో నరకాసుర పాలన జరుగుతోందని, మనుషుల రూపంలో ఉన్న సైకోల పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగులో హత్యలు చేస్తున్నారని విమర్శించారు. సిఎం చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజల్లో ఏహ్యాభావం ఏర్పడిందని చెప్పారు. వైయస్‌ఆర్ సిపి వాళ్లకు పనులు చేయొద్దని చెబుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని విమర్శించారు. పోలీస్ వ్యవస్థ ఎక్కడుంది అని ప్రశ్నించారు. చంద్రబాబుతో సహా టిడిపి నేతలు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని దాడులు చేయమని, భయపెట్టమని, ఊళ్లోంచి తరిమేయమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి మంచి పేరుందని, నాగమల్లేశ్వరరావు కుటుంబానికి నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉందని తెలియజేశారు. టిడిపి నేతల దోపిడిని అడ్డుకోవడమే నాగమల్లేశ్వరరావు చేసిన నేరమా? అని వైసిపి మాజీ ఎమ్మెల్యే బాబురావు మీద దాడి చేసి కొడుతుంటే అడ్డుపడింది నాగమల్లేశ్వరరావు కాదా? అని పేర్ని నాని నిలదీశారు. కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ ఇటీవల జైలు నుంచి బెయిల్ పై విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో, ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో ఉన్న ఓ వైసీపీ నేత ఇంట్లో వంశీని మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్నినాని ఆత్మీయంగా కలిసి పరామర్శించారు. అలాగే, వంశీ ఆరోగ్యంపై ఇరువురు నేతలు అడిగి తెలుసుకున్నారు. అయితే, వల్లభనేని వంశీ, కొడాలి నాని, పేర్నినాని మధ్య కొంతసేపు పలు అంశాలపై చర్చలు జరిగాయి. వంశీతో పాటు-, అన్ని కేసుల్లో అరెస్టయిన ఆయన అనుచరులను కూడా కొడాలి నాని పరామర్శించారు. ఈ ఉదయం కోర్టు విధించిన షరతుల మేరకు గుడివాడ, గన్నవరం పోలీస్ స్టేషన్లలో కొడాలి నాని, వల్లభనేని వంశీ సంతకాలు చేశారు.


# బెల్లంపల్లి రోడ్లకు మహర్ధశ



**అదిలాబాద్, జూలై5( వెలుతురు):**
నగరబాటతో నిర్మించిన రోడ్ల తర్వాత ఎంతో కాలానికి గానీ బెల్లంపల్లి మున్సిపల్ రహదారులకు మహర్దశ వచ్చింది. గత వైఎస్సార్ ప్రభుత్వ హాయంలో బెల్లంపల్లిలో నగరబాట పథకంలో భాగంగా విశాలమైన రోడ్లకి అంకురార్పణ జరిగింది. 2004 సంవత్సరానికి ముందు నిర్మితమైన రోడ్ల తర్వాత ఇప్ప టి వరకు రహదారులు ప్రగతికి నోచుకోలేదు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అప్పటి బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాయంలో రహదారుల దుస్థితి యధాతథంగానే ఉండిపోయింది. ఈ నేపద్యంలో మరోసారి కాంగ్రెస్ సాయంలోనే పురపాలక రోడ్లకు అదృష్టం వరించింది. రూ. 10. 10 కోట్లతో నిర్మించ తలపెట్టిన రహదారుల నిర్మాణ పనులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇటీవలనే శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే.బెల్లంపల్లి మున్సిపాలిటీలో రోజురోజుకు జనాభా ఘన నియంగా పెరుగుతోంది. అందుకు తగినట్టుగా ప్రజలకు రవాణా సౌకర్యం, ట్రాఫిక్ సమస్యలకి పరిష్కారం ఒక్కటే రహదారుల అభివృద్ధి చెంద డం. ఇప్పటికే దశాబ్దాల క్రితం నుంచి బెల్లంపల్లిలో రహదారులు అభివృద్ధి ఎక్కడ వేసి న గొంగళి అక్కడనే చందంగా ఉండిపోయింది. గతంతో పోలిస్తే పట్టణీకరణ మెరుగయింది.రహదారులు కూడా మునుపటి కంటే ప్రజలకు ఓ మేరకు సౌకర్యంగానే ఉన్నాయి. ప్రస్తుత ప్రజల అవసరాలకు తగినట్టుగా, పట్టణీకరణకు అనుగుణంగా రహదారులు మరింతగా అభివృద్ధి చెందడం అవసరం. పాత ఇరుకు రోడ్ల వల్ల వాహనాల రద్దీ బాగా పెరిగిపోయింది. ట్రాఫిక్ సమస్యల వల్ల ప్రజలు నిత్యం అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ ప్రజల, పట్టణ ప్రజల తక్షణ సదుపాయాలతోపాటు భవిష్యత్తును దృష్టి లో పెట్టుకొని 4 ప్రధాన రోడ్ల వెడల్పు, కొత్త రోడ్ల నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుదుతున్నారు.ఈ రోడ్ల లో 2 సీసీ రోడ్లు,2 బీ టీ రోడ్లు గా అభివృద్ధి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ తయారయ్యిం ది. ఈ క్రమంలోనే టీ యూ ఎఫ్ ఐ డీ సీ నిధులు రూ. 10.10 కోట్లు నిధులు పట్టణ రోడ్ల అభివృద్ధి కోసం మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.నిర్దేశించిన నిర్మాణ ప్రతిపాదనల మేరకు పట్టణంలో సింగరేణి ఏరియా ఆసుపత్రి నుంచి కాంటా చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు చేయడం తో పాటు 2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్నదాదాపు 40 ఫీట్ల రోడ్డును 66 ఫీట్లు పెంచుతున్నారు. ఈ మేరకు మార్కింగ్ పనులు కూడా జరిగాయి. రూ 6.70 కోట్లతో బీటీ రోడ్డు, రూ. 2 కోట్లతో పాత జీఎం ఆఫీస్ మహాత్మగాంధీ చౌరస్తా నుంచి పోచమ్మ గుడి వరకు కిలోమీటర్ బీటీ రోడ్డు నిర్మాణం జరుగనుంది.ఈ మేరకు రోడ్డు వెడల్పు పనులు కూడా జరిగాయి. ప్రస్తుతం 15 ఫీట్లు ఉన్న ఈ రోడ్డును 30 ఫీట్ల వరకు వెడల్పు చేస్తున్నారు. కాంటా చౌరస్థా నుంచి కూరగాయల మార్కెట్, బెల్లంపల్లి బస్తి మీదుగా కిలో మీటరు పోచమ్మ దేవాలయం ప్రధాన రహదారి వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు 15 ఫీట్ల నుంచి 30 ఫీట్లు వెడల్పు చేసి కిలో మీటర్ సీసీ రోడ్డును రూ. 80 లక్షలతో నిర్మించనున్నారు. రోడ్డు పనులు కూడా కొలిక్కి వచ్చాయి. అదే విధంగా పాత బస్టాండ్ నుంచి శిశు మందిర్ స్కూల్ మీదుగా షంషీర్ నగర్ వరకు 700 మీటర్ల సీసీ రోడ్డును రూ. 60 లక్షల తో నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం ఉన్న 15 ఫీట్లు ఉన్న రోడ్డును 30 ఫిట్ల వరకు వెడల్పు చేసి రోడ్డు నిర్మించనున్నారు. పట్టణంలో నూతనంగా చేపట్టనున్న విశాలమైన రహదాల నిర్మాణానికి ప్రజలు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలి. మున్సిపాలిటీ అభివృద్ధి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. ఇరుకు రోడ్లు విశాలంగా అభివృద్ధి చెందితే బెల్లంపల్లి పట్టణ ప్రజల రవాణా కష్టాలు తొలగిపోతాయి.రోడ్డుకు అడ్డంగా ఉన్న సింగరేణి విద్యుత్ స్తంభా లు, ప్రహరీలు, ప్రభుత్వ విద్యుత్ స్తంభా లు, పెరిగిన చెట్ల విషయంపై ఆయా శాఖలకు ఇప్పటికే లేఖ లు రాశాం. శంకుస్థాపన జరిగిన రహదాల నిర్మాణ పను లు శీఘ్రగతిన చేపడతాయని కమిషనర్ తెలిపారు.

## మారిన ఆర్టీఏ కార్యాలయాలు

**హైదరాబాద్, జూలై5( వెలుతురు):**
తెలంగాణలోని ఓ ఆర్టీఏ ఆఫీసులో ఓ వ్యక్తికి ఊహించని అనుభవం ఎదురైంది. దాన్ని చూసి ఆయన ఎన్నాళ్ల కెన్నాళ్లకు అంటూ జరిగిన వ్యవహారాన్ని సోషల్‌మీడియా వేదికగా రాసుకొచ్చారు. ఏ ప్రభుత్వ ఆఫీసుకి వెళ్లినా ఏజెంట్లు కచ్చితంగా కనిపిస్తారు. ఒకవేళ ఏజెంట్లు లేకపోతే ఆ పని కాదు. అనే భావన వ్యక్తుల మనసులోకి బలంగా నాటుకుపోయింది. కామన్‌మేన్ లేనిపోని విధంగా కొర్రీలు పెడతారు. అదే ఏజెంట్లు వెళ్తే క్షణాల్లో చేసి పెడతారు. ఆ విధంగా తయారయ్యారు అధికారులు. తాజాగా హైదరాబాద్‌లోని ఓ వ్యక్తి వెహికిల్ రిజిస్ట్రేషన్ కోసం చాలాకాలం తర్వాత ఆర్టీఏ ఆఫీసుకు వెళ్లారు. అక్కడ పరిస్థితి చూసి షాకయ్యారు. ఇంతకీ తాను వచ్చింది ఆర్టీఓ ఆఫీసు.. లేక ఏదైనా ప్రైవేటు కంపెనీ అన్న డౌట్ వచ్చింది. ఎందుకంటే అక్కడ పరిస్థితి చాలా తేడాగా కనిపించింది. ఒకప్పుడు ఆర్టీఓ ఆఫీసుకు వెళ్లగానే ఈగలు మూసినట్టు మూగేవారు ఏజెంట్లు. ప్రస్తుతం ఒక్క ఏజెంట్ కూడా కనిపించలేదు. వెయ్యి.. రెండు వేలు అవుతుందని చెప్పే దళారీలు కనిపించేవారు. ఏజెంట్లకు బదులు ఆర్టీఏ సిబ్బంది ఎటు వెళ్లాలో.. ఏం చేయాలో క్లియర్‌గా చెప్పడం ఆయనకు కనిపించింది. వాహనాల రిజిస్ట్రేషన్‌కు ఏయే డాక్యుమెంట్లు కావాలో ఓపిగ్గా చెప్పారట అధికారులు. అది చూసి ఆయనకు చాలాసంతోషం అనిపించింది. ఆఫీసులో పని ముగిశాక వెహికిల్ దగ్గరకు వచ్చి అన్నీ చెక్ చేసి మీ పనైపోయింది. ఇక మీరు వెళ్లిపోవచ్చు అని చెప్పడం ఆయనకు చాలా ముచ్చటేసింది. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుని సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు లంచాల రూపంలో వారిని వేధించే పరిస్థితిపై బాధ వేసేది. ఇదంతా ఒకప్పటి మాట. తాజాగా ప్రస్తుతం ఆ పరిస్థితిలో మార్పు చూసి ఎప్పటికీ ఇలాగే ఉండిపోతే బాగుండు అనిపించిందని సోషల్ మీడియా వేదికగా రాసుకొచ్చారు. అక్కడకు వచ్చిన వారిలో చాలామందికి ఇంకా అవగాహన లేదని రాసుకొచ్చారు. వాళ్లు తెలిసిన వాళ్లను పట్టుకుని వచ్చిన సందర్భాలు కనిపించాయి తెలిపారు. తెలిసిన ఏజెంట్ ఎవరైనా దొరుకుతారా అంటూ ఫోన్‌లో ఆరా తీస్తున్న సన్నివేశాలు కనిపించాయని రాసుకొచ్చారాయన. కొందరు ఏజెంట్లు ఆర్టీఏ ఆఫీసు లోపలికి రాకుండా ప్రహారీ బయటే ఫోన్ ద్వారా గైడ్ చేస్తోన్న పరిస్థితి గమనించానని ప్రస్తావించారు. మారిన పరిస్థితిపై ప్రజల్లో ఇంకా అవగాహన రావాల్సి ఉందనిపించిందని మనసులోని మాట బయటపెట్టారు. ఈ మార్పు వెనుక అసలు కారణం బయటపెట్టారాయన. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతి నుంచే ఈ పరిస్థితులు మారినట్లు ఆయన చెప్పుకొచ్చారు. . ఈ మధ్యకాలంలో ఆర్టీఏ ఆఫీసులపై ఏసీబీ దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ పని చేసే సిబ్బంది ఒళ్లు దగ్గర పెట్టుకుని పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. వెహికిల్ చెక్ చేసిన తర్వాత వినియోగదారుల నుంచి ఏమీ తీసుకోవడానికి వాళ్లు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. వినియోగదారుల పని తర్వాత మన వైపే చూడకుండా అధికారులు వెళ్లి పోతున్నారు. అది చూసి తనకు ఆశ్చర్యంతో పాటు సంతోషం వేసిందన్నాడు. సిస్టమ్.. సిస్టమ్ లా నడుస్తోందని, ఈ మార్పుకు కారణమైన రేవంత్ సర్కారుకు కృతజ్ఞతలు చెప్పుకున్నారు ఆయన.



# రన్యారావు ఆస్తులు జప్తు



బెంగళూరు, జూలై 5, ( వెలుతురు)

కన్నడ నటి రన్యా రావు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో బిగ్ అప్డేట్ వచ్చింది. బంగారం అక్రమ రవాణా, మనీలాండరింగ్ కేసులో ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాత్కాలికంగా ఆమెకు సంబంధించిన రూ.34.12 కోట్ల విలువైన స్థిరాస్తులను జప్తు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద ఈ చర్య తీసుకుంది. స్వాధీనం చేసుకున్న ఆస్తులు బెంగళూరు, తుమకూరు జిల్లాల్లో ఉన్నాయి, వాటిలో విలాసవంతమైన ఇల్లు, ప్లాట్, పారిశ్రామిక భూమి, వ్యవసాయ భూమి ఉన్నాయి.సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసులో ముంబై విమానాశ్రయంలో ఇద్దరు విదేశీయులు (ఒక ఒమన్, ఒక యుఎఇ నివాసి) రూ.18.92 కోట్ల విలువైన 21.28 కిలోల బంగారంతో పట్టుబడ్డారు. దీనికి కొన్ని రోజుల ముందు మార్చి 3న బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో 14.213 కిలోల బంగారంతో రన్యా రావును అరెస్టు చేశారు. దీని విలువ రూ.12.56 కోట్లు. రూ.2.67 కోట్ల నగదు, రూ.2.06 కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు కూడా అతని ఇంటి నుండి స్వాధీనం చేసుకున్నారు.రన్యా రావు అతని సహచరుడు తరుణ్ కొండూరు రాజు ఇతరులు వ్యవస్థీకృత బంగారు స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను నడుపుతున్నారని దర్యాప్తులో తేలింది. ఈ బంగారాన్ని దుబాయ్, ఉగాండా ఇతర దేశాల ద్వారా భారతదేశానికి తీసుకువచ్చారు. అక్రమ రవాణా కోసం తప్పుడు కస్టమ్ డిక్లరేషన్‌లను ఉపయోగించారు. బంగారాన్ని స్విట్జర్లాండ్ లేదా అమెరికాకు పంపినట్లు చూపించారు. వాస్తవానికి దీనిని భారతదేశానికి తీసుకువచ్చారు.

# మోడీ దిగ్రేట్....

## 25 దేశాల అవార్డులు..



న్యూఢిల్లీ, జూలై 5, ( వెలుతురు)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ట్రినిడాడ్-టొబాగో అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్-టొబాగో' లభించింది. ఈ గౌరవాన్ని ఆ దేశ అధ్యక్షురాలు క్రిస్టీన్ కంగలూ ఆయనకు ప్రదానం చేశారు. ఇది ఒక విదేశీ దేశం ప్రధానమంత్రి మోడీకి ఇచ్చిన 25వ అంతర్జాతీయ గౌరవం. గతంలో, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్ సహా అనేక దేశాల నుండి ఆయన అత్యున్నత గౌరవాలను కూడా అందుకున్నారు. ఇప్పటి వరకు విదేశాల అత్యున్నత పురస్కారాలు పొందిన ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు.ఈ గౌరవంతో, ప్రధానమంత్రి మోదీ రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్-టొబాగో చరిత్రలో ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న తొలి విదేశీ నాయకుడిగా నిలిచారు. ఈ గౌరవాన్ని భారత్-ట్రినిడాడ్ మధ్య బలమైన ద్వైపాక్షిక సంబంధాలు, ప్రపంచ వేదికలలో భారతదేశం చురుకైన పాత్ర, ప్రధానమంత్రి మోదీ నాయకత్వానికి గుర్తింపుగా భావిస్తున్నారు.అత్యున్నత జాతీయ పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో'ను అందుకున్నందుకు మీకు, మీ ప్రభుత్వానికి, మీ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని' ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 140 కోట్ల మంది భారతీయుల తరపున ఈ గౌరవాన్ని నేను ఉమ్మడి గర్వంగా అంగీకరిస్తున్నాను. ఈ గౌరవం మొదటిసారిగా ఒక విదేశీ నాయకుడికి ఇవ్వడటం మన ప్రత్యేక సంబంధాల బలాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సంబంధం మన ఉమ్మడి చరిత్ర, సాంస్కృతిక వారసత్వంపై ఆధారపడి ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.180 సంవత్సరాల క్రితం భారతదేశం నుండి ఇక్కడికి వచ్చిన ప్రజలు మన స్నేహానికి పునాది వేశారని ప్రధాని మోదీ అన్నారు. వారి చేతులు ఖాళీగా ఉన్నప్పటికీ, వారి మనస్సులు భారతీయ నాగరికత, సంస్కృతి, వైవిధ్యంతో సమృద్ధిగా ఉన్నాయి. వారు నాటిన పరస్పర సామరస్యం, సద్భావన విత్తనాలు నేడు ట్రినిడాడ్ సాకారం అవుతున్నాయి. మన ఉమ్మడి సంప్రదాయం, సంస్కృతి, ఆచారాలను ఇప్పటికీ భారతీయ సమాజం పరిరక్షించడం చాలా గర్వకారణం అని ప్రధాని మోదీ కొనియాడారు.అధ్యక్షుడు కనగలును ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ, మీ పూర్వీకులు తమిళనాడుకు చెందినవారని, ఇది తిరువళ్ళువర్ జీ పుట్టిన ప్రదేశం అని అన్నారు. బలమైన దేశాలకు 6 విషయాలు ఉండాలని తిరువళ్ళువర్ జీ అన్నారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ధైర్యవంతులైన సైన్యం, దేశభక్తిగల పౌరులు, వనరులు, మంచి ప్రజా ప్రతినిధులు, బలమైన రక్షణ, ఎల్లప్పుడూ మనతో పాటు నిలిచే స్నేహపూర్వక దేశాలు. ట్రినిడాడ్-టొబాగో భారతదేశానికి చాలా స్నేహపూర్వక దేశం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.ప్రధాని మోదీ, ట్రినిడాడ్ అధ్యక్షురాలు క్రిస్టీన్, ప్రధాని కమలాతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరిపారు. ట్రినిడాడ్ పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. 1999 తర్వాత భారత ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి.

# నేషనల్ మెడికల్ కమిషన్‌లో ఇంటి దొంగలు..

న్యూఢిల్లీ, జూలై 5, ( వెలుతురు)




దేశవ్యాప్తంగా అనేక మెడికల్ కాలేజీలను తనిఖీ చేయాల్సిన నేషనల్ మెడికల్ కమిషన్‌లో భారీ స్కాం బయటపడింది. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా దేశవ్యాప్తంగా 36 మంది వైద్యులు, పలు మెడికల్ కాలేజీలపై సీబీఐ కేసు నమోదు చేసింది. వీరిలో తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన పలువురు వైద్యులు సైతం ఉండటం విశేషం. అసలేంటి మెడికల్ స్కాం దీన్ని ఫ్రాడ్ చేశారు.? మెడికల్ కాలేజీలను అనునిత్యం తనిఖీ చేయాల్సిన అధికారుల ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యాలతో కుమ్మక్కయి వారికి ముందస్తు సమాచారం చేరవేస్తూ తనిఖీ జరిగిన సమయంలో ఎలాంటి అవకతవకలు లేవు అని నిరూపించేలా ముందస్తు సమాచారాన్ని లీక్ చేస్తున్నాయి. నేషనల్ మెడికల్ కమిషన్ లోని ఇన్స్పెక్షన్ సభ్యులుగా ఉన్న పలువురితో కలిసి కేంద్ర ప్రభుత్వ హెల్త్ అండ్ వెల్ఫేర్ శాఖలోని పలువురు అధికారులు కలిసి ఈ అక్రమాలకు పాల్పడ్డారు..సాధారణంగా మెడికల్ కాలేజీలో వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంటుంది. మెడికల్ కాలేజీలలో పరికరాలు, వసతులు మెడికల్ కాలేజీల అనుమతులు, రెన్యువల్ చేసుకునే విధానాలపై పటిష్టమైన నిబంధనలు కేంద్ర ప్రభుత్వం విధించింది. వీటి మొత్తాన్ని మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ వెల్ఫేర్ లో పనిచేసే పలువురు అధికారులు పరిస్థితి మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. వీరితోపాటు నేషనల్ మెడికల్ కమిషన్ లో పనిచేసే ఇన్స్పెక్షన్ బృందంలోని సభ్యులు మెడికల్ కాలేజీలకు వెళ్లే ముందే ఏ కాలేజీ కి వెళ్తున్నామో వారికి ముందస్తు సమాచారం ఇచ్చి వారి నుండి పెద్ద మొత్తంలో ముడుపులు వసూలు చేస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా లక్షలు కోట్ల రూపాయలను ఈ తరహాలో అక్రమంగా సంపాదిస్తున్నారు.ఈ భాగోతం కేవలం ఒక రాష్ట్రానికి పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా అనేక మెట్రో నగరంలో ఉన్న మెడికల్ కాలేజీలలో ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో ఈ వ్యవహారం నడుస్తుంది. మెడికల్ కాలేజీలలో తనిఖీకి వెళ్లే ముందే ఆయా కళాశాలలకు ఎంఎంసీలోని కీలక సభ్యుల నుంచి సమాచారం వెళ్ళటంతో మెడికల్ కాలేజ్ యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకొని తనిఖీ సమయంలో వచ్చిన అధికారులకు లక్షల రూపాయలు అప్పజెబుతున్నారు. బెంగళూరు ఇండోర్లీ డిల్లీ ఉదయపూర్ ఏపీ తెలంగాణ ప్రాంతంలో ఉన్న మెడికల్ కాలేజీ ల యాజమాన్యాలను కాలేజీల డైరెక్టర్లను సిబిఐ నిందితుల జాబితాలో చేర్చింది.ముందస్తు సమాచారాన్ని ప్రైవేటు కాలేజ్ యాజమాన్యాలకు చేర్చినందుకు కేంద్ర ప్రభుత్వంలో పనిచేసే అధికారులకు హవాలా మార్గంలో చెల్లింపులు వెళుతున్నట్టు సిబిఐ దర్యాప్తులో బయటపడింది. చతిస్గడ్ లోని రావత్ పురా సర్కార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ చైర్మన్ రవిశంకర్ జి, అదే కాలేజీలో డైరెక్టర్ గా ఉన్న అతుల్ కుమార్ తివారి, రాజస్థాన్ గీతాంజలి యూనివర్సిటీ రిజిస్టర్ మయూర్, ముంబై టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ స్టడీస్ ఛాన్సర్ డిపి సింగ్ , వైజాగ్ గాయత్రి మెడికల్ కాలేజ్ డైరెక్టర్ వెంకట్, ఫాదర్ కొలంబో మెడికల్ సైన్సెస్ వరంగల్ కాలేజ్ డైరెక్టర్ జోసెఫ్ పై కేస్ నమోదు చేశారు సిబిఐ అధికారులు. దీనితోపాటు నేషనల్ మెడికల్ కమిషన్ సభ్యులు డాక్టర్ మంజప్ప, డాక్టర్ చరిత, డాక్టర్ రజిని రెడ్డి, డాక్టర్ అశోక్ లను సిబిఐ నిందితులుగా చేర్చింది. ఇక మరోవైపు నేషనల్ హెల్త్ అథారిటీ జాయింట్ డైరెక్టర్‌తో పాటు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులు మొత్తం ఎనిమిది మంది ను సైతం సీబీఐ నిందితుల జాబితాలో చేర్చింది.ఈ విధంగా మొత్తం 36 మందిపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.ఇక దక్షిణ రాష్ట్రాలకు సంబంధించి హర్యానాకు చెందిన డాక్టర్ వీరేంద్ర కుమార్ కీలకపాత్ర పోషించారు. ఏపీ, తెలంగాణతో పాటు బెంగళూరులో ఉన్న మెడికల్ కాలేజీలలో కావాల్సిన అనుమతులు ఇక్కడ తనిఖీల సందర్భంలో ముందస్తు సమాచారాన్ని కదిరి అనంతపురంకు చెందిన డాక్టర్ హరీ ప్రసాద్ ద్వారా ఏపీ తెలంగాణ్ లో ఉన్న పలు ప్రైవేట్ మెడికల్ కాలేజ్ లకు ముందస్తు తనిఖీ సమాచారం చెప్పిన వీరేంద్ర కుమార్..వీటితో పాటు వైజాగ్ లోని గాయత్రి మెడికల్ కాలేజీ, వరంగల్ లో నీ ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజ్ లకు కావలసిన పనులు మొత్తం హరి ప్రసాద్ తో పాటు డాక్టర్ అంకం రామ్ బాబు, డాక్టర్ కృష్ణ కిషోర్ సరి చేసేవారు. ప్రైవేట్ కాలేజ్ యాజమాన్యాలు ఇచ్చే డబ్బు మొత్తాన్ని దక్షిణ రాష్ట్రాల నుండి డాక్టర్ హరిప్రసాద్ కలెక్ట్ చేసేవారు. డాక్టర్ హరిప్రసాద్ నుండి డాక్టర్ వీరేంద్ర కుమార్ కి హవాలా రూపంలో ఈ డబ్బు చేరేది. వరంగల్ కొలంబో కాలేజ్ కు చెందిన ఫాదర్ జోసెఫ్ 2 దఫాలుగా 66 లక్షల రూపాయలను చెల్లించాడు.కొద్దిరోజులు కూర్చుని అనంతపురం జిల్లా కదిరిలో డాక్టర్ హరిప్రసాద్ ఇంటిపై సీబీఐ అధికారులు తనిఖీలు చేశారు. కీలక డాక్యుమెంట్ లతోపాటు పలు సామాగ్రిని సీబీఐ స్వాధీనం చేసుకుంది. అధికారులు తనిఖీలకు వచ్చిన సందర్భంలో టెంపరరీగా ఫ్యాకల్టీని అద్దెకు తీసుకొచ్చి, ఇక్కడ ఎలాంటి అక్రమాలు జరగడలేదని ఇన్స్పెక్షన్ రిపోర్టు రాయించుకునేవారు. రిపోర్టు రాసినందుకు సభ్యులకు లక్షల రూపాయల కొద్దీ ముడుపులు చెల్లించేవారు. ఇక హెడ్ ఆఫీస్ లోను పలువురు సభ్యుల తీరు ఆశ్చర్యానికి గురిచేసింది. ఇన్స్పెక్షన్ జరగబోయే కాలేజీ లకు సంబంధించి రిపోర్టులను ఫోటోలు తీసి మరి ఆ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు పంపించి డబ్బులు దండుకున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై అనేక చోట్ల సీబీఐ తనిఖీలు నిర్వహించింది. త్వరలోనే ఈ స్కాంలో అరెస్ట్ ల పర్వం కొనసాగనుంది

# రచ్చెక్కుతున్న ఇంటి పోరు

హైదరాబాద్, జూలై 5, ( వెలుతురు)

బీఆర్ఎస్ లో కల్వకుంట్ల కవిత తుపాను కొనసాగుతూనే ఉంది. నిత్యం ఏదో ఒక కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తూ ఆమె అయితే వార్తల్లో ఉంటున్నారు కానీ పార్టీ మాత్రం బద్నాం అవుతుంది. కల్వకుంట్ల కవిత అసంతృప్తి ఇప్పట్లో చల్లారేటట్లు కనిపించడం లేదు. సొంత సోదరుడు కేటీఆర్ ను ఆమె లక్ష్యంగా చేసుకుని చేస్తున్న కామెంట్స్ పార్టీ క్యాడర్ ను కూడా కొంత ఆవేదనకు గురి చేస్తున్నాయి. కల్వకుంట్ల ఇంట్లో ఈ విభేదాలు ఎవరూ ఊహించనవి. కేటీఆర్, కవిత, హరీశ్ రావు అందరూ కలసి కేసీఆర్ కు అండగా ఉంటారని అనుకున్నారు. కానీ ఇప్పుడు కవిత చేస్తున్న కామెంట్స్ తో పాటు కేటీఆర్ మొండిపట్టు పట్టడం వంటివి చూస్తుంటే రాను రాను ఈ వివాదం మరింత ముదురుతుందని, సద్దుమణిగే అవకాశాలు లేవన్నది స్పష్టంగా తెలుస్తుంది. కల్వకుంట్ల కవిత తన ఫోన తో పాటు తనఇంట్లో వారి ఫోన్లు కూడా గత ప్రభుత్వంలో ట్యాప్ అయినట్లు అనుమానం వ్యక్తం చేయడంతో అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాదనకు ఊతమిచ్చినట్లయింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్




కేటీఆర్ పేరు నేరుగా ప్రస్తావించకపోయినప్పటికీ ఆయనతో పాటు మరికొందరు కుటుంబ సభ్యులను కూడా టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. కేసీఆర్ పక్కనే కోటరీలాగా మారి ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారని కవిత పదే పదే ఆరోపిస్తున్నారు. సంతోష్ రావు గురించి కవిత ఈ వ్యాఖ్యలు చేశారని అంటున్నారు. ఇక కవిత చేసిన వ్యాఖ్య కూడా పార్టీలోనే కలకలం రేపేదిగా ఉంది. ఎప్పటికైనా తాను ముఖ్యమంత్రిని అవుతానని ఆయన అన్నమాట ఇప్పుడు గులాబీ పార్టీలో గుబులుపుట్టిస్తున్నాయి... కల్వకుంట్ల కవిత అసలు టార్గెట్ ముఖ్యమంత్రి అన్నట్లుగానే మాట్లాడటంతో ఇంక వివాదం మరింత పీక్స్ కు చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంటిపోరు కారు పార్టీలో ఇబ్బందిగా మారిందని సోషల్ మీడియాలో గులాబీ పార్టీకి చెందిన కార్యకర్తలే కామెంట్స్ చేస్తున్నారు. ఈ వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టి పార్టీని అధికారంలోకి తెచ్చే ప్రయత్నం చేయాలని, ఇలాగే కుటుంబంలో వివాదాలు కొనసాగితే కాంగ్రెస్ కు మరోసారి అవకాశం చేజేతులా ఇచ్చినట్లవుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇటు కవిత అటు కేటీఆర్ ఇద్దరూ ఎవరు చెప్పినా వినే పరిస్థితుల్లో లేకపోవడంతో ఇప్పుడప్పుడే ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడే అవకాశం కనిపించడం లేదని స్పష్టంగా తెలిసింది.


# జూలై 7న మిత్రబృందం ఆత్మీయ సమ్మేళనం...

## అందరూ తప్పక హాజరు కావాలి...

కరీంనగర్ జూలై 5, ( వెలుతురు)

పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆత్మీయ సమ్మేళనం జులై 7న నిర్వహించడం జరుగుతుందని పూర్వ విద్యార్థుల మిత్రబృందం సభ్యులు డిఎస్ ప్రసాద్, బట్టు సుధాకర్, మెట్టు రవి ,నాగుల రాజేందర్ కోరారు. శనివారం కరీంనగర్ జిల్లా జిల్లా కేంద్రంలోని కళాభారతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మిత్ర బృందం సభ్యులు మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుతం మంచిర్యాల జిల్లాలోని రామకృష్ణాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల లో 1987/1988 సంవత్సరం పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ



విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుటకు మిత్ర బృందం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని, జులై 7న రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి పూర్వము పాఠశాలలో విద్యను అభ్యసించిన 1987/1988 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సకాలంలో హాజరై పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మిత్ర బృందం వార్షికోత్సవ కేక్ కట్ చేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నేడు ఆత్మజ్ఞానం సామూహిక ధ్యానం..

## - అందరూ ఆహ్వానితులే...

## -పిరమిడ్ ఉపాధ్యక్షురాలు ప్రెసిడెంట్ సీతా మహాలక్ష్మి..

కరీంనగర్ జూలై 5, ( వెలుతురు)



నేడు ఆత్మ జ్ఞానం సామూహిక ధ్యానం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని బ్రహ్మర్షి పితా మహా పత్రీజీ సర్వాత్మ పిరమిడ్ ఉపాధ్యక్షురాలు సీతామహాలక్ష్మి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బ్రహ్మహర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో కొనసాగుతున్న సర్వాత్మ పిరమిడ్ కేంద్రంలో నేడు ఆదివారము ఉదయము 10 గంటల నుండి జ్ఞానదాత, సీనియర్ పిరమిడ్ మాస్టర్ కట్ట కళాధర్ రెడ్డి గారిచే ధ్యాన ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అధిక సంఖ్యలో హాజరై పిరమిడ్ మెడిటేషన్ అవలంబించుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని సీత మహాలక్ష్మి కోరారు.

# తెలంగాణలో 13 పార్టీలకు నోటీసులు

హైదరాబాద్, జూలై 5, ( వెలుతురు)

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరు సంవత్సరాలుగా ఎటువంటి ఎన్నికల్లోనూ పోటీ చేయని రాజకీయ పార్టీలకు తమ గుర్తింపును కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ మేరకు రాష్ట్రంలోని 13 రాజకీయ పార్టీలకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. తమ పార్టీల పేరును రిజిస్టర్డ్ జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఈసీ పేర్కొంది. ఈ చర్యలు తీసుకునేందుకు గాను ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.పార్టీల పేరుతో దినపత్రికల్లో ప్రకటనలు, సోషల్ మీడియాల్లో ప్రచారం చేయడంతో పాటు.. ఆయా పార్టీలను జాబితా నుంచి తొలగించాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన ప్రతిపాదనలను ఈ నెల 10వ తేదీలోపు సమర్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారుల నుంచి అందే నివేదికను కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పంపనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా రాజకీయ పార్టీల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. గతంలో కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఇలాంటి చర్యలు తీసుకుంది.నోటీసులు అందుకున్న




పార్టీల్లో హన్మకొండ జిల్లాకు చెందిన తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ, హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ, జాగో పార్టీ, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్, తెలంగాణ లోక్ సత్తా పార్టీ, తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం, యువ పార్టీ ఉన్నాయి. అలాగే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్-పూలే), తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ కూడా ఈ జాబితాలో ఉన్నాయి.రంగారెడ్డి జిల్లాకు చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ, జాతీయ మహిళా పార్టీ, యువ తెలంగాణ పార్టీ, చివరగా వరంగల్‌కు చెందిన తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) కూడా నోటీసులు అందుకున్నాయి. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చిన్న పార్టీల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## రాజాసాబ్ ముగింపులో ప్రభాస్

కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.




## రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం ముంబై తారల ఆసక్తి



సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ఫ్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహ అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు- రీసెంట్లీ- పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.

## ఐశ్వర్-అభిషేక్ బచ్చన్‌ల విడాకుల పుకార్లు

### రూమర్స్‌ను మేము పట్టించుకోమన్న అభిషేక్



కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీ వాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింత పెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్ డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించి మాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటే అందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మా అమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్ గా ఇలాంటివి మా గురించి ఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమ విడాకుల రూమన్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్యరాయ్ ను స్విట్జర్ లాండ్ లో 1995లో ఫస్ట్ -టైమ్ కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్ కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్ నెస్ పెరిగింది. ఆమె వ్యక్తిత్వం అంటే నాకు ఎంతో ఇష్టం. మా నాన్నగారి సినిమాల్లో నటిస్తుందని తెలిసి ఇంకా సంతోషించాను. మెల్లిమెల్లిగా ఇద్దరం ఒకరికొకరం అర్థం అయ్యాం. మా ఇద్దరి మధ్య అప్పుడు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎప్పటికీ మేమంతా కలిసే ఉంటాం. నా కూతురు ఆరాధ్య అంటే మాకు ఎంతో ఇష్టం. ఇప్పటికీ ఆమెకు ఫోన్ లేదు. ఆమె మా ఇంటి గౌరవాన్ని కాపాడుతోంది. ఆమె ఎదుగుదల పట్ల మేం ఎంతో సంతోషంగా ఉన్నాం. ఎప్పటికీ ఆమె వ్యక్తిత్వానికి మేం గౌరవం ఇస్తూనే ఉంటాం అని చెప్పారు అభిషేక్ బచ్చన్.

## ఫిష్ వెంకట్‌కు ప్రభాస్ సాయంఅంటూ ప్రచారం

### అదంతా ఉత్తిదే అని కొట్టి పారేసిన కుటుంబం

తన భర్త ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, దీనస్థితిలో ఉన్న తమను ఆదుకోవాలంటూ నటుడు ఫిష్ వెంకట్ భార్య సువర్ణ కోరుతున్నారు. వెంకట్ నాలుగేళ్లుగా రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే వెంకట్ ఆరోగ్య పరిస్థితిపై నటుడు ప్రభాస్ స్పందించి రూ.50లక్షలు ఆర్థిక సాయం అందించారని వస్తున్న వార్త అవాస్తవమని ఆయన భార్య సువర్ణ తెలిపారు. ప్రభాస్‌కు ఈ విషయం తెలియక పోవచ్చని.. తెలిస్తే తమకు తప్పకుండా సాయం చేస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సినీ పెద్దలు, దాతలు ముందుకు వచ్చి తన భర్తను కాపాడాలని కోరారు. తీవ్ర అనారోగ్యంతో టాలీవుడ్ సహాయ నటుడు ఫిష్ వెంకట్ ప్రస్తుతం కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆయనకు తప్పనిసరిగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉండగా... ఆపరేషన్‌కు రూ.50 లక్షల వరకూ ఖర్చవుతుందని వైద్యులు తెలియజేశారు. అయితే ఎవరైనా దాతలు ఉంటే సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. వెంకట్ కుమార్తె సహా కుటుంబ సభ్యులు ఇప్పటికే పలుమార్లు ఆర్థిక సహాయం కోరినప్పటికీ, సినీ పరిశ్రమ నుంచి పెద్దగా స్పందన రాలేదట. కుటుంబం చేసిన విజ్ఞప్తికి గబ్బర్ సింగ్ గ్యాంగ్ (కొంతమంది సహనటులు) మాత్రమే స్పందించారని, మిగిలిన వారు ఎవరు కూడా రెస్పాండ్ కాలేదని వార్తలు వచ్చాయి. అయితే ప్రముఖ హీరో ప్రభాస్ ఫిష్ వెంకట్‌కు రూ. 50 లక్షల సాయం ప్రకటించారని స్థానిక, జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.ఆపరేషన్‌కి కావల్సిన సాయం అందిస్తామని ప్రభాస్ టీం నుండి ఒకరు కాల్ చేసినట్టు జోరుగా ప్రచారాలు అయితే నడిచాయి. దీనిపై కొందరు ప్రభాస్ టీమ్‌ని వివరణ కోరగా, తాము కాల్ చేయలేదని, ఏదైన విషయం ఉంటే మీడియా ద్వారా తెలియజేస్తామని



అన్నారట. దీంతో ప్రభాస్ సాయంకి సంబంధించి వచ్చిన వార్తలు అన్నీ ఫేక్ అని తేలింది. కుటుంబ సభ్యులు ఒక కిడ్నీని దానం చేయాలన్నా కూడా వారిది మ్యాచ్ కావడం లేదట. నా తండ్రి రక్తం గ్రూపు నాది మ్యాచ్ కాకపోవడంతో డాక్టర్స్ తిరస్కరించారు. నాన్న తమ్ముడి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయినా కూడా ఆయనకు పలు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. దాతలు ఎవరైనా ఉన్నారేమోనని డోనర్ సంస్థలను సంప్రదిస్తున్నాం అని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఫిష్ వెంకట్ విలన్, హాస్య పాత్రలతో ప్రేక్షకులకి మంచి వినోదాన్ని పంచారు.. గబ్బర్ సింగ్, బన్నీ, దిల్, నాయక్, అత్తారింటికి దారేది, డీజే టిల్లు, అదుర్స్, ఢీ, మిరపకాయ్ వంటి హిట్ సినిమాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇటీ-వల ఆహాలో రిలీజ్ అయిన 'కాఫీ విత్ ఎ కిల్లర్' మూవీలో కూడా నటించి అలరించారు. అలాగే, 'మా వింత గాథ వినుమా' మూవీలో కనిపించి సందడి చేశారు.

## ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్ ..

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.




## హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్

టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం



తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు- సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అయితే ఇప్పుడు పూర్తిస్థాయి నటుడిగా మారుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కో-డైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అనస్వర రాజన్ సూపర్ శర, థగ్స్, రేఖచిత్రం, పైంకీలి వంటి చిత్రాలతో గుర్తింపు పొందింది.



# వెలుతురు

రాష్ట్రీయం । జాతీయం

https://epaper.velthuru.com

ఆదివారం 6 జూలై 2025


## యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

**- స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహణ**



**యాదగిరిగుట్ట, జూలై5( వెలుతురు):**
తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం సాగించారు. నమో నారసింహా అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం ఉదయం గిరి ప్రదక్షిణ జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది. తొలుత వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. కొండ చుట్టూ తిరిగారు. ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయంలోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శ్రీవేంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక చింతనతో క్షేత్ర సందర్శనకు వచ్చే భక్తులకు మానసిక ఉల్లాసం అందించే లక్ష్యంగా దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం కావడంతో గుట్టైన భక్తుల కోలాహలం కనిపించింది.

## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ



**హైదరాబాద్, జూలై5( వెలుతురు):**
మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో శనివారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు.

## చదువుకుంటామన్న చిన్నారులకు అండ

**- నెల్లూరు జిల్లా ఘటనపై మంత్రి లోకేశ్ హామీ**

**అమరావతి, జూలై5( వెలుతురు):**



చదువంటేనే అమ్మో అని భయపడిపోతున్న కాలంలో.. మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ-, విద్యాశాఖ మంత్రి నారా లోకష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా స్పందించారు. నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం అని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వెంకటరామ శ్రీకాంత్ అనే వ్యక్తికీ ఆపదలో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. రోజు కూలీ చేసుకుంటూ బతికే శ్రీకాంత్ తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టడంతో వాళ్ల కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చికిత్సకు రూ.9 లక్షల వరకూ ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో.. చివరి ప్రయత్నంగా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్‌తో పాటు-, ఆయన తండ్రి కూడా అనారోగ్యంగా ఉన్నారని.. దయచేసి ఆదుకోవాలని ఎక్స్ వేదికగా ఓ యూజర్ చేసిన అభ్యర్థనకు చలించిపోయిన మంత్రి లోకేష్ స్పందించారు. వీలైనంత త్వరగా సాయం అందిస్తామని తెలిపారు.

## పనివేళలను సవరించిన ప్రభుత్వం

**హైదరాబాద్, జూలై5( వెలుతురు):**
వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.


## నీటికుంటలో పడి అక్కాతమ్ముళ్ల మృతి


**అదిలాబాద్, జూలై5( వెలుతురు):**
ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. మావల పరిధిలోని గ్రీన్ సిటీ సమీపంలో సైకిళ్లు నడుపుతూ వెళ్తుండగా.. ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న నీటి కుంటలో పడి అక్క వినూత్న (11), తమ్ముడు విధాత (9) మృతి చెందారు. వారి మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- వెల్లడించారు.

# రాజాసింగ్‌ను వదిలించుకునేందుకు సిద్ధం

**- ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదన్న భావన**

**- త్వరలోనే బిజెపి నిర్ణయం తీసుకునే అవకాశం**





**హైదరాబాద్, జూలై5( వెలుతురు):**
పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు- తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదునుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు- తెలిసింది. పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు- సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు- తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్య నేతలంతా ఉన్నట్టు- చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు- తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు వెల్లడించారు. ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం సమ్మతిస్తే జూలై నెలాఖరులోపే రాజాసింగ్ వ్యవహారం తేలిపోతుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీతోపాటు- అసెంబ్లీ స్పీకర్ కూడా ఆయన రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్‌లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తున్నది. జూబ్లీహిల్స్‌తోపాటే గోషామహల్‌కు కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉంటాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదల కానుంది. అప్పుడే రాష్ట్రంలోని ఈ రెండు నియోజకవర్గాలకు కూడా ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

# దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు..

**- శాఖలవారీగా వృద్ధికి అవకాశమున్న అంశాలతో జిల్లా, నియోజకవర్గ ప్రణాళికలు**

**- వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా రూపకల్పన**

**- 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి లక్ష్యం**

**- పశు సంవర్ధక, ఉద్యాన, ఎంఎస్ఎంఈ, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి**

**- క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలపైనా చొరవ**

**- జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్**






**విజయవాడ, జూలై5( వెలుతురు):**
ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులను గుర్తించేలా టీంలను ఏర్పాటు- చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షకులుగా ఉన్న వారిని గుర్తించి.. వారి సలహాలను తీసుకుంటామన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. అగ్రికల్చరల్, ఇండస్ట్రియల్, సర్వీస్ సెక్టార్లపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన చేయూతను ఇస్తామని ప్రకటించారు. ఏటా లక్ష్యాలను నిర్దేశించుకుని.. వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా తీర ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాలలో వ్యవసాయం, పరిశ్రమలు నెలకొల్పడంపై శ్రద్ధ పెడుతున్నామని అన్నారు. బ్యాంకుల నుంచి సబ్సీడీ రుణాలు ఇప్పించి.. వారు ఆర్థికంగా నిలబడేలా చేస్తామని తెలిపారు. రాష్ట్రంతో పాటు-, ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా అనుమతులను సరళతరం చేస్తామని మంత్రి అన్నారు. మైనింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి.. అవసరమైన అనుమతులు ఇస్తామని అన్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని.. అందుకే జిల్లాలో ఆయా ప్రదేశాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి ప్రజలు తిలకించేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామన్నారు మంత్రి. కొండపల్లి బొమ్మల ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు- కళాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. అమరావతి నుంచి అనేక ప్రధాన ప్రాంతాలకు వెళ్లేలా ప్రధాన రహదారులు అనుసంధానం చేస్తామన్నారు. త్వరలోనే ఎక్స్ ప్రెస్ హైవే కూడా వస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్చలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుని అన్ని విధాలా ఎన్టీఆర్ జిల్లాను అభివృద్ధి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా చర్చించామని.. తప్పకుండా త్వరలోనే ఫలితాలను అందరూ చూస్తారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటు లో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్‌టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాత), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశమున్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యాంత్రీకరణ తదితరాలపై చర్చించి, ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశర చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు కార్యాచరణపై సూచనలు చేశారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో కీలక అధ్యాయం పీ4 అని.. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరిగిందని.. వీటిని సరైన కార్యాచరణతో అమలుచేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు- తెలిపారు. 2023-24లో జిల్లా తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా దీన్ని 2028-29 నాటికి రూ. 6,38,946కు, 2047-48 నాటికి రూ. 62,88,851కు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశిరచుకున్నట్లు వివరించారు. నియోజకవర్గాల స్థూల ఉత్పత్తి, విలువ జోడింపులను పెంచడం ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని.. ఇది స్వర్ణాంధ్రకు దోహద పడుతుందన్న ఉద్దేశంతో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశిరచుకోవడం జరిగిందని.. వాటిని చేరుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభివృద్ధి ఆకాంక్షితులు సమన్వయంతో పనిచేయనున్నట్లు- వివరించారు. క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలతో పాటు ఆధ్యాత్మిక, ఎకో, నదీ పర్యాటకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు- తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ, సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు- తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ప్రగతిపై నిరంతర మదింపు ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమని.. ఆటోనగర్‌లో ఆటోమొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చాలా ముఖ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలో కొత్తగా వివిధ ప్రాంతాల్లో ఈట్ స్ట్రీట్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు.

# నాగబాబుకు పదవీ యోగ్యం లేనట్టేనా

**విజయవాడ, జూలై5( వెలుతురు):**
జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. ఆయనకు మంత్రి పదవి వస్తుందని అందరూ భావించారు. అంతకు ముందయితే నాగబాబుకు శాఖలను కేటాయిస్తూ కూడా పెద్దయెత్తున ప్రచారం జరిగింది. అయితే ఇప్పటి వరకూ నాగబాబుకు మంత్రిపదవి ఊసే ఇప్పుడు వినపడటకపోవడం వెనక అనేక కారణాలున్నాయని అంటున్నారు. ఎమ్మెల్సీ అయిన వెంటనే నాగబాబును మంత్రి పదవిలోకి తీసుకుంటామని స్వయంగా పవన్ కల్యాణ్ తో పాటు చంద్రబాబు నాయుడు కూడా మీడియా చిట్ చాట్ లో ప్రకటించడంతో ఆయనకు మంత్రి పదవి ఖాయమనుకున్నారు. కానీ తర్వాత ఇటు చంద్రబాబు, అటు పవన్ కల్యాణ్ లు ఇద్దరూ ఈ విషయంలో కొంత ఆలోచనలో పడినట్లు సమాచారం.నాగబాబుకు సినిమాటోగ్రఫీ శాఖ ఇస్తారని ప్రచారం కూడా జరిగింది. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల ప్లస్ లు, మైనస్ లు బేరీజు వేసుకుంటే తీసుకోకపోవడమే మంచిదన్న నిర్ణయానికి వచ్చినట్లుంది. ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో ఇంకా ఒక పదవి ఖాళీగా ఉంది. ఆ పదవిలో నాగబాబు కంటే వేరు వారికి ఇస్తే రాజకీయంగా కొంత ప్రయోజనం చేకూరుతుందని చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ భావించినట్లు తెలిసింది. నిజానికి నాగబాబుకు సామాజికవర్గం కూడా శాపంగా మారింది. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు కేబినెట్ లో జనసేన నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లు ఉన్నారు. అందులో నాదెండ్ల మనోహర్ మినహాయిస్తే మిగిలిన ఇద్దరు కాపు సామాజికవర్గానికి



చెందిన వారు. నాగబాబుకు కూడా పదవి ఇస్తే నలుగురిలో ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవులు ఇచ్చినట్లవుతుంది. కాపుల్లో అసంతృప్తి... అలాగే తెలుగుదేశం పార్టీలో నూ కాపు సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి టీడీపీ కూడా మంత్రి పదవులు ఇచ్చింది. పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు కూడా కేబినెట్ లో ఉండటంతో ఎక్కువ మంది కాపులకు కేబినెట్ లో అవకాశం ఇచ్చినట్లవుతుందన్న భావన కలుగుతుందని చంద్రబాబు నాయుడు కూడా పవన్ తో చెప్పినట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీలోనూ కాపు సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అనేక మంది మంత్రి పదవి కోసంఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో నాగబాబును మంత్రివర్గంలో తీసుకుంటే కాపు సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఒకింత అసంతృప్తికి లోనయ్యే అవకాశముందన్న అంచనాలు కూడా మంత్రిపదవి దక్కకపోవడానికి కారణంగా చెబుతున్నారు. రాజకీయ నేత కాకపోవడంతో... నాగబాబు రాజకీయ నేత కాదు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశం లేదు. ప్రజల్లో నేరుగా గెలిచింది లేదు. ఇప్పటి వరకూ ఎమ్మెల్సీలకు చంద్రబాబు మంత్రివర్గంలో చోటు కల్పించలేదు. ఎమ్మెల్సీగా ఒకరికి అవకాశమిస్తే వారి నుంచి కూడా డిమాండ్ అధికమవుతుందని అంటున్నారు. సినిమా నటుడిగా ప్రజల్లోకి పెద్దగా తిరగలేని నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చినందున ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువని భావించి చంద్రబాబు పవన్ కల్యాణ్ కు నచ్చ చెప్పి అంగీకరింప చేసినట్లుతెలిసింది. మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతోనే నాగబాబు కూడా ఎమ్మెల్సీ పదవి వచ్చిన తర్వాత పెద్దగా యాక్టివ్ గా కనిపించకపోవడానికి కారణమిదేనని అంటున్నారు. మొత్తం మీద నాగబాబుకు మంత్రి పదవి దక్కడం ఇప్పట్లో లేనట్లే కనిపిస్తుంది.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com